# ఆర్టిఐ ఎక్స్‌ప్రెస్
తెలుగు జాతీయ దినపత్రిక



విలేకరులు కావలెను

ఆర్టిఐ ఎక్స్‌ప్రెస్ తెలుగు జాతీయ దినపత్రిక

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏకైక దినపత్రిక RTI న్యూస్ పేపర్ లో ప్రింటింగ్ యూనిట్ గల న్యూస్ పేపర్ లో పని చేయుటకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో జిల్లా కేంద్రాలలో నియోజకవర్గాలలో మండల కేంద్రాలలో సామాజిక స్ఫూర్తి కలిగి ఉండి అంకిత భావంతో పనిచేసే విలేకరులు కావలెను. ఆసక్తి కలిగిన వారు క్రింది ఉన్న నంబర్ కి సంప్రదించగలరు.

సంప్రదించండి

7668886666



సంపుటి : 01 సంచిక : 64 ఎడిటర్: కొట్లపల్లి ఫౌజియా పేజిలు : 8, వెల రూ. 2, /- సోమవారం -02 - మార్చి - 2026


## వైద్య రంగానికి బడ్జెట్‌లో 6 శాతంతో నిధుల వెల్లువ




- క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం: సీఎం చంద్రబాబు
- 15 ఏళ్లలోపు బాలికలకు ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ షురూ
- ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు కీలక హామీ
- గత ప్రభుత్వంలో తిరుమల పవిత్రతకూ భంగం కలిగించారంటూ ఫైర్



### హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను ప్రారంభించిన సీఎం

విద్యార్థినికి టీకా వేస్తున్న ఆరోగ్య సిబ్బంది, చిత్రంలో సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్

విజయనగరం, న్యూస్‌టుడే, చీపురుపల్లి/గ్రామీణం: భవిష్యత్తులో క్యాన్సర్ రహిత సమాజానికి అందరం పాటుపడదామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి విజయనగరం జిల్లా చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రిలో శనివారం ఆయన ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలో ఈ ప్రక్రియ తీరును పరిశీలించారు. 14 ఏళ్ల బాలికలు ఎ.పావని, పి.కౌశల్యకీర్తి, కె.లావణ్య, పి.జోషికకు టీకాలు వేయించారు. అనంతరం వారితో మాట్లాడారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్, డైరెక్టర్ కె.పద్మావతి, రాష్ట్ర ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవి, డీఎంహెచ్‌వో డాక్టర్ జీవనరాణి తదితరులు పాల్గొన్నారు

# దేవుడికి ద్రోహం చేస్తే క్షమించను

- త్వరలో 'ఏఐ డాక్టర్' సేవలు
- కర్నూలులో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్
- దిగ్గజ సంస్థల రాకతో ఉత్తరాంధ్రలో పేదరికం దూరం
- రావివలస ప్రజావేదికలో సీఎం చంద్రబాబు
- పేదల ఇళ్లకు వెళ్లి, సామాజిక పింఛన్ల పంపిణీ

### గంజాయి బ్యాచ్, రౌడీలూ.. ఖబడ్దార్!



విజయనగరం: ప్రజల ఆరోగ్య ప్రమాణాలు పెంచేందుకు అత్యాధునిక వైద్యసేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్యరంగాన్ని బలోపేతం చేస్తున్నామని, ఇప్పటికే సంజీవని పేరిట డిజిటల్ హెల్త్ రికార్డుల నమోదు చేపట్టామని గుర్తుచేశారు. త్వరలో 'ఏఐ డాక్టర్' ద్వారా రోగులకు ప్రాథమిక అంశాల్లో సందేహాలు నివృత్తి చేస్తామని, అవసరమైతే చికిత్స కూడా జరిగేలా చూస్తామన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలంలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. తొలుత చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించారు. మిగతా.. 2లో

## జలమండలికి భూ కేటాయింపులు రద్దు



- శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా
- శారదాపీఠం భూములపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం
- కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది

# జూన్ 2న తెలంగాణ పండుగ ఘనంగా జరుపుకోవాలి

## మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక

- ప్రజాపాలనప్రగతి ప్రణాళిక పేరుతో రాష్ట్రమంతటా ప్రత్యేక కార్యక్రమం
- గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు...
- పౌర సేవలను సులభతరం చేసేలా సాంకేతిక సంస్కరణలు
- సంస్కరణల కోసం సీనియర్ ఐఏఎస్ జయేశ్ ఆధ్వర్యంలో కమిటీ
- ఐఏఎస్ అధికారులే ప్రభుత్వానికి వెన్నెముక
- 4న కలెక్టర్ల సమావేశంలో అందరి పనితీరుపై మాట్లాడతా
- కార్యదర్శుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: ప్రజాప్రభుత్వ పథకాలు.. అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'కార్యక్రమం చేపడుతున్నట్లు మిగతా.. 2లో

## 'ఇరాన్‌పై దాడుల్ని భారత్ ఖండించాలి'


'ఇరాన్‌పై దాడులను మేం ఖండిస్తున్నాం



- ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్య చట్టవిరుద్ధం
- ఆయన షియా సమాజానికి గొప్ప నాయకుడు'
- ఇరాన్‌పై దాడుల్ని తక్షణమే ముగియాలని,ఈ విషయంలో భారత ప్రభుత్వం తన పాత్ర పోషించాలి

2లో

## ఈ హత్య కిరాతకమైన చర్య... ఖమేనీ మరణంపై ఘాటుగా స్పందించిన పుతిన్




అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి

ఈ ఘటనను సినికల్ మర్డర్ గా అభివర్ణించిన పుతిన్

# మీకోసం నరక ద్వారాలు తెరిచి ఉంచుతున్నాం..

- . అమెరికా, ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకార దాడులు
- అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం
- ప్రతీకారంగా గంటల వ్యవధిలోనే విరుచుకుపడ్డ ఇరాన్ సైన్యం
- కువైట్, దుబాయ్‌లోని అమెరికా బేస్‌లే లక్ష్యంగా క్షిపణి దాడులు
- దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సహా పలు కీలక ప్రాంతాల్లో పేలుళ్లు
- యుద్ధం విస్తరించే ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన



ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు దట్టంగా అలుముకున్నాయి. ఇరాన్ అణు చర్చలు విఫలమైన నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడిగా నిర్వహించిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించడం తెలిసిందే. టెహ్రాన్‌తో పాటు పలు నగరాలపై జరిగిన ఈ భీకర వైమానిక దాడులకు మిగతా.. 2లో

# ఖమేనీ హత్య హేయమైన చర్య

- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ
- ప్రజాస్వామ్య దేశాల తీరు హేయమంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం
- మహాత్మా గాంధీ సూక్తులను గుర్తు చేస్తూ శాంతి ఆవశ్యకతపై ట్వీట్
- గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను రక్షించాలని మోదీకి డిమాండ్



వయనాడ్ : వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఖమేనీ మరణించడం, అనంతరం మిగతా.. 2లో


# వేసవి భగభగలు

- ఈ వేసవిలో అత్యధిక వేడిమి రోజులే ఉండే చాన్స్
- ఏప్రిల్ మొదటి వారం నుంచే 40 డిగ్రీలు దాటనున్న గరిష్ట ఉష్ణోగ్రతలు... మే నెలలో గరిష్టంగా
- 44 నుంచి 46 డిగ్రీ సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు
- ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం
- భూపాలపల్లి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వడగాలుల ప్రభావం



హైదరాబాద్: వేసవి భగభగలు తీవ్రమవుతున్నాయి. ప్రస్తుతం సాధారణ స్థితిలో నమోదు కావాల్సిన ఉష్ణోగ్రతలు ఒకట్రెండు డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా నమోదవుతుండగా రానురాను తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మార్చి నుంచి మే మధ్య కాలాన్ని వేసవి సీజన్‌గా పరిగణిస్తాం. ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి రెండో వారం మిగతా.. 2లో

## అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సైన్యాధిపతి మౌసవి మృతి




- టెహ్రాన్‌లో రక్షణ మంత్రి, ఐఆర్‌జీసీ చీఫ్‌తో పాటు ఏడుగురు కమాండర్ల మరణం
- సుప్రీం లీడర్ ఖమేనీ మృతిని ధృవీకరించిన ఇరాన్ ఆర్మీ
- అమెరికా, ఇజ్రాయెల్ పై తీవ్ర స్థాయిలో ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరిక

## పేలుడు పదార్థాల ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం.. 15 మంది మృతి




- మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో పేలుడు పదార్థాల ఫ్యాక్టరీలో ప్రమాదం
- కటోల్ తహసీల్‌లోని ఎస్‌బీఎల్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఘటన

# వైద్య రంగానికి బడ్జెట్‌లో 6 శాతంతో నిధుల వెల్లువ

అమరావతి: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని జోడు గుర్రాల్లా పరుగులు పెట్టిస్తున్నామని, ప్రజారోగ్యానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావివలసలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ... క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. మహిళల్లో అత్యధికంగా వస్తున్న సర్వైకల్ క్యాన్సర్‌ను అరికట్టేందుకు 15 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ టీకాలను ఉచితంగా అందిస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. బయట మార్కెట్లో రూ.4 వేలు ఉండే ఈ టీకాను, రాష్ట్రంలోని 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా అందించేందుకు రూ.14.11 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. కర్నూలులో రూ.50 కోట్లతో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నామని, తాజా బడ్జెట్‌లో వైద్య రంగానికి ఏకంగా రూ.19,305 కోట్లు కేటాయించామని తెలిపారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సీఎం కీలక ప్రకటన చేశారు. రాబోయే మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి, ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, విశాఖలో డేటా సెంటర్ల రాకతో ఈ ప్రాంత ముఖచిత్రం మారిపోనుందని చెప్పారు. గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత పాలకులు ప్రజలనే కాకుండా దేవుడిని కూడా మోసం చేశారని, తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడి అపచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూములు కాజేయాలని చూస్తే, తాము అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసి ప్రజలకు భరోసా కల్పించామని గుర్తుచేశారు. సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## జలమండలికి భూ కేటాయింపులు రద్దు

హైదరాబాద్: తెలంగాణలోని శారదాపీఠం భూముల అంశానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. భూములను శారదా పీఠానికే కొనసాగించాలని ఆదేశించారు. అదే సమయంలో జలమండలికి భూ కేటాయింపులు రద్దు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారుల సీఎం రేవంత్ సమావేశం అయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా తీశారు. ఈ క్రమంలోనే నిర్మాణాల తాజా స్థితిని తెలియజేయనందుకు అధికారులపై రేవంత్ ఫైర్ అయినట్లు సమాచారం. కాగా, 2019లో తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని, ఇది ఆ పీఠం విజ్ఞప్తి మేరకే జరిగినట్లు తెలుస్తోంది.

బీఆర్ఎస్ ధ్వజం

శారదా పీఠం భూములు అంశానికి సంబంధించి రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ ధ్వజమెత్తింది. తెలంగాణలో ఇళ్లు కూల్చడం అయిపోయిందని, ఇక దేవాలయాలు కూల్చడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమయ్యారంటూ హరీష్ రావు విమర్శించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటం ఇష్టం లేదా అంటూ ప్రశ్నించారు.

# 'ఇరాన్‌పై దాడుల్ని భారత్ ఖండించాలి'

## 'ఇరాన్‌పై దాడులను మేం ఖండిస్తున్నాం

హైదరాబాద్: మధ్య ప్రాచ్య దేశాలపై అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్ని భారత్ ఖండించాలని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులపై ఓవైసీ స్పందించారు. 'ఇరాన్‌పై దాడులను మేం ఖండిస్తున్నాం. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్య చట్టవిరుద్ధం, అనైతికం. ఆయన షియా సమాజానికి గొప్ప నాయకుడు' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై దాడుల్ని తక్షణమే ముగియాలని,ఈ విషయంలో భారత ప్రభుత్వం తన పాత్ర పోషించాలని కోరారు. ఈ దాడులు ఇలాగే కొనసాగితే గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర అస్థిరత నెలకొనే అవకాశం ఉంది. దాడుల్ని కేంద్రం ఖండించాలి. అంతర్జాతీయ స్థాయిలో దేశం శాంతి ప్రయత్నాలకు ముందడుగు వేయాలి. గల్ఫ్ దేశాల్లో దాదాపు కోటి (10 మిలియన్) మంది భారతీయులు ఉద్యోగాలు చేస్తున్నారు. యుద్ధం కొనసాగితే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ యుద్ధం కొనసాగితే గల్ఫ్ ప్రాంతంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో కల్లోలం తప్పదు. భారతీయులు అక్కడ చిక్కుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## ఈ హత్య కిరాతకమైన చర్య...


## ఖమేనీ మరణంపై ఘాటుగా స్పందించిన పుతిన్

ఢిల్లీ: ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మరణంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా స్పందించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో ఖమేనీ ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని 'సినికల్ మర్డర్' (కిరాతక హత్య)గా అభివర్ణించిన పుతిన్.. ఇది అంతర్జాతీయ చట్టాలను, మానవత్వాన్ని పూర్తిగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌కు పుతిన్ ఓ లేఖ రాశారు. ఖమేనీని రష్యాలో అత్యుత్తమ రాజనీతిజ్ఞుడిగా గుర్తుంచుకుంటామని, ఇరు దేశాల సంబంధాల బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని ఆ లేఖలో కొనియాడారు. శనివారం జరిగిన ఈ దాడుల్లో ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, పలువురు సీనియర్ సైనిక అధికారులు మరణించినట్లు ఇరాన్ మీడియా ధృవీకరించింది. ఈ ఘటనతో ఇరాన్ 40 రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. తమ నాయకుడి మరణానికి ప్రతీకారం తీర్చుకోవడం తమ చట్టబద్ధమైన హక్కు, బాధ్యత అని ఇరాన్ స్పష్టం చేసింది. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తుండటంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ అధినేతలు స్పందిస్తూ.. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు జరగాలని సూచించారు. ఖమేనీ మరణం ప్రపంచ రాజకీయాల్లో, ముఖ్యంగా రష్యా-ఇరాన్ సంబంధాల్లో కీలక మార్పులకు కారణం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సైన్యాధిపతి మౌసవి మృతి

ఢిల్లీ: ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన సంయుక్త వైమానిక దాడులు ఆ దేశానికి కోలుకోలేని దెబ్బతీశాయి. ఈ దాడుల్లో ఇరాన్ ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దోల్లాహిం మౌసవి మరణించినట్లు ఆ దేశ ప్రభుత్వ మీడియా ఐఆర్ఐబీ టీవీ ఆదివారం వెల్లడించింది. జిన్హువా వార్తా సంస్థ కథనం ప్రకారం.. టెహ్రాన్‌పై జరిగిన ఈ భీకర దాడుల్లో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) చీఫ్ కమాండర్ మొహమ్మద్ పాక్‌పూర్, రక్షణ మండలి కార్యదర్శి అలీ షంఖానీ, రక్షణ మంత్రి అజీజ్ నసిర్‌జాదే కూడా ప్రాణాలు కోల్పోయారు. టెహ్రాన్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఇరాన్ ఉన్నతాధికారులు సమావేశమైనట్లు మిలిటరీ ఇంటెలిజెన్స్ గుర్తించిందని, ఆ వెంటనే ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ మెరుపు దాడులు చేసిందని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) ప్రకటించింది. ఈ ఆపరేషన్‌లో రక్షణ మంత్రి, ఐఆర్‌జీసీ చీఫ్ సహా మొత్తం ఏడుగురు సీనియర్ కమాండర్లను మట్టుబెట్టినట్లు ఐడీఎఫ్ స్పష్టం చేసింది. మరికొంతమంది బాధితుల వివరాలు వెల్లడికావాల్సి ఉందని స్థానిక మీడియా పేర్కొంది. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందినట్లు ఆ దేశ ప్రభుత్వ టీవీ అధికారికంగా ధృవీకరించింది. తమ నాయకుడి మరణంపై ఐఆర్‌జీసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖమేనీ మరణానికి కారణమైన అమెరికా, ఇజ్రాయెల్ "హంతకులపై" ప్రతీకారం తీర్చుకుంటామని టెలిగ్రామ్ వేదికగా శపథం చేసింది. చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా అత్యంత భీకరమైన దాడులతో (ఫెరోషియస్ అఫెన్సివ్) సమాధానం చెబుతామని, తమ దేశంపై దాడి చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించింది. ఈ పరిణామాలతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి.

# పేలుడు పదార్థాల ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం.. 15 మంది మృతి



మహారాష్ట్ర: మహారాష్ట్రలో ఘోర ప్రమాదం సంభవించింది. నాగ్‌పూర్ జిల్లాలోని ఓ పేలుడు పదార్థాల తయారీ ఫ్యాక్టరీలో ఆదివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో కనీసం 15 మంది మృతి చెందారని, పలువురు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కటోల్ తహసీల్ పరిధిలోని రౌల్‌గావ్ గ్రామంలో ఉన్న ఎస్‌బీఎల్ ఎనర్జీ లిమిటెడ్ ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మైనింగ్, పారిశ్రామిక అవసరాల కోసం ఈ కంపెనీ పేలుడు పదార్థాలను తయారు చేస్తుంది. ఉదయం 7 గంటల నుంచి 7:15 గంటల మధ్య ఫ్యాక్టరీలోని డిటోనేటర్ ప్యాకింగ్ యూనిట్‌లో ఈ పేలుడు జరిగినట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడులో గాయపడిన వారిని వెంటనే నాగ్‌పూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, పూర్తి వివరాలతో త్వరలో ఒక ప్రకటన విడుదల చేస్తామని కంపెనీ అధికారి ఒకరు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుల సంఖ్యపై భిన్నమైన నివేదికలు వస్తుండటంతో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జూన్ 2న తెలంగాణ పండుగ ఘనంగా జరుపుకోవాలి



ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 99 రోజుల కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కార్యక్రమాల షెడ్యూల్‌ను రూపొందించి, వాటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక లోగో తయారు చేయాలని సీఎస్‌ను ఆదేశించారు. ఫైళ్లలో ఉన్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో ఫలితాలుగా మారాలని, ప్రజలకు పథకాల ప్రయోజనం ప్రత్యక్షంగా చేరేలా యంత్రాంగం మొత్తం ఒకే లక్ష్యంతో పనిచేయాలని చెప్పారు. ఈ 99 రోజుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌తోపాటు రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అన్ని కార్యాలయాల్లో పారిశుధ్యం, పరిశుభ్రత కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఇందుకు ప్రతి శాఖ, ప్రతి జిల్లా, ప్రతి అధికారి మిషన్ మోడ్‌లో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో శనివారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. పురోగతిని స్వయంగా పరిశీలిస్తానని, క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తానని చెప్పారు. అధికారుల పనితీరు లోపాలను సహించబోమని హెచ్చరించారు. ఐఏఎస్ అధికారులే ప్రభుత్వానికి వెన్నెముక అని.. ప్రతి పథకం, ప్రతి పాలసీ విజయం, వైఫల్యం వారిపైనే ఆధారపడి ఉన్నాయన్నారు. మార్చి 4న నిర్వహించే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపై మాట్లాడతానని వెల్లడించారు.

ఇంటి నుంచే అన్ని సేవలు పొందేలా..

పరిపాలనలో అధునాతన సాంకేతికను సమర్థంగా వినియోగించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రజలు ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారానే అన్ని పథకాలు, సేవలు పొందేలా సాంకేతిక సంస్కరణలు తీసుకురావాలని నిర్దేశించారు. కరెంట్ మీటర్, ఇళ్ల నిర్మాణానికి అనుమతి, నల్లా కనెక్షన్ మొదలు ప్రభుత్వం నుంచి పొందాల్సిన అనుమతులు, సేవలకు ప్రజలు ఆఫీసులకు రావాల్సిన అవసరం లేకుండా పనులు జరగాలని చెప్పారు. వాహనం కొన్న షోరూంలోనే రిజిస్ట్రేషన్ చేసే విధానం అమల్లోకి వచ్చిందని, ఇలా ప్రతి విభాగంలోనూ సంస్కరణలు తీసుకురావాలన్నారు. ఏ ఫైలు, ఏ అర్జీ ఎక్కడ ఉందో దరఖాస్తుదారు తెలుసుకునే సునాయస విధానం ఉండాలని సూచించారు. సమూల మార్పులతో సాంకేతిక సంస్కరణలు అమలు చేసేందుకు ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ అధ్వర్యంలో కమిటీ వేయాలని ఆదేశించారు. మూడు వారాల్లో నివేదికను అందజేయాలని కోరారు. ప్రతీ విభాగంలో డిజిటల్ గవర్నెన్స్ అమలు చేయాలని, డేటా నిల్వ చేస్తున్న పాత కాలం సర్వర్లను వచ్చే 20 ఏళ్లకు సరిపడేలా అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు.

కేంద్రం సమ్మిట్‌పై విమర్శలొచ్చాయి..

కేంద్రం నిర్వహించిన ఏఐ సమ్మిట్‌పై కొన్ని విమర్శలు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ మూడు జోన్లుగా విభజించామని గుర్తు చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో చేపట్టాల్సిన సర్వీస్ సెక్టార్ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ప్రతి ఐఏఎస్ అధికారి తమ శాఖలో బెస్ట్ ప్రోగ్రామ్‌ను డిజైన్ చేసుకోవాలని, తమంతట తాముగా గర్వపడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

ఉద్యోగుల డేటా సిద్ధంగా ఉండాలి..

రెగ్యులర్ ఉద్యోగులతోపాటు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సమాచారం అన్ని శాఖల కార్యదర్శుల వద్ద సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని ఆదేశించారు. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలని, బడ్జెట్ ప్రతిపాదనల్లో వీటిని చేర్చాలని సూచించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను రాబట్టుకునేందుకు ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని, నిధుల సద్వినియోగం చేపట్టడం వల్ల ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు కూడా రాష్ట్రం సాధించుకునే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం ఉండాలని, అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

### ప్రజలు మార్పును స్వాగతిస్తున్నారు..

పారదర్శకత, జవాబుదారీతనం, మార్పును తీసుకొస్తామనే హామీతో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం రెండేళ్ల మూడు నెలలు పూర్తి చేసుకుందని, ప్రజలు కోరుకున్న మార్పును స్వాగతిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరుస ఎన్నికల్లో ప్రజలు తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని అన్నారు. ఇప్పటివరకు సాధించిన విజయాలను నిజాయితీగా అంచనా వేసుకుని, ఎక్కడ లోటుపాట్లు ఉన్నాయో గుర్తించాలని అధికారులను హెచ్చరించారు. వచ్చే ఎన్నికల నాటికి మిగిలిన రెండేళ్లు తొమ్మిది నెలలకు సరైన ప్రణాళికతో కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎం సూచించారు.

# దేవుడికి ద్రోహం చేస్తే క్షమించను

మొదటి పేజి తరువాయి

బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రావివలస గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడారు. ప్రసంగం ఆయన మాటల్లోనే.. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ ఐటీ సంస్థలు ఉత్తరాంధ్రకు వస్తున్నాయి. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విజయనగరం జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణం త్వరలో పూర్తవుతుంది. ఉత్తరాంధ్ర తీరంలో అపారంగా ఖనిజ నిక్షేపాలున్నాయి. సంబంధిత పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు వస్తాయి. పేదరికం దూరమవుతుంది. గత ప్రభుత్వం భూ రికార్డులను మార్చేసింది. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి, రెవెన్యూ రీసర్వే చేస్తున్నాం. క్యూఆర్ కోడ్ వంటి ఫీచర్లతో పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తున్నాం. తప్పుచేసిన వారెవరైనా వదిలిపెట్టను. దేవుడికి ద్రోహం చేస్తే అస్సలు క్షమించను. గత ప్రభుత్వంలో రసాయనాలతో నెయ్యి తయారుచేసి తిరుమలలో స్వామివారికి నైవేద్యంగా సమర్పించారంటే.. ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో అర్థం చేసుకోవాలి. వైకాపా ఎమ్మెల్యేలు ప్రజాసమస్యలపై చర్చించడానికి శాసనసభకు రాకుండా.. అడ్డదారుల్లో మాట్లాడుతున్నారు. వారి ఐదేళ్ల పాలనలో రౌడీయిజం పరాకాష్ఠకు చేరింది. నేడు రాష్ట్రంలో రౌడీలకు చోటులేదు. గంజాయి బ్యాచ్.. ఖబడ్దార్!

బాధితుల్లో మహిళలే ఎక్కువ..

దేశంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉచితంగా వేసేలా ప్రధాని మోదీ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2012 నాటి నివేదికల ప్రకారం రాష్ట్రంలో 29 వేల మందికి పైగా క్యాన్సర్ బాధితులుండగా, 2025 నాటికి ఆ సంఖ్య 32 వేలకు మించింది. మహిళలు ఎక్కువగా దీని బారినపడుతున్నారు. గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ఇస్తున్నాం. ఒక డోస్‌కు రూ.4 వేల వరకు ఖర్చవుతుంది. ప్రభుత్వం ఉచితంగానే అందిస్తోంది. ఇప్పటికే 1.72 కోట్ల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశాం. 5.07 లక్షల మందికి నోటి క్యాన్సర్ రావొచ్చని ఫలితాల్లో వెల్లడైంది. 2.58 లక్షల మందికి రొమ్ము, మరో 3.40 లక్షల మందికి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదముందని తేలింది. రోగులకు చికిత్స, పరిశోధనల కోసం కర్నూలులో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. తాజా బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి రూ.19,300 కోట్లు కేటాయించాం. పేదలకు రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా అందించాలన్నది ప్రణాళిక. బీమా కంపెనీల ద్వారా 2.5 లక్షల వరకు ఉచిత వైద్యసేవలు అందిస్తాం. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా రూ.25 లక్షల వరకు బీమా కల్పిస్తాం. పంటలకు పురుగు మందులు మోతాదుకు మించి వాడొద్దు. అధిక యూరియా వినియోగం క్యాన్సర్‌కు కారణమవుతోంది.


# ఖమేనీ హత్య హేయమైన చర్య

మొదటి పేజి తరువాయి

అనంతరం పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆమె ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రపంచానికి ఇప్పుడు కావాల్సింది యుద్ధం కాదని, శాంతి అని ఆమె స్పష్టం చేశారు. "కన్నుకు కన్ను సిద్ధాంతం ప్రపంచాన్ని గుడ్డిది చేస్తుంది" అన్న మహాత్మా గాంధీ మాటలను ప్రియాంక ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశాలకు నాయకత్వం వహిస్తున్నామని చెప్పుకునే వారు, ఒక సార్వభౌమ దేశాధినేతను ఇలా లక్ష్యంగా చేసుకుని హత్య చేయడం, వేలాది మంది అమాయకుల ప్రాణాలు తీయడం అత్యంత హేయమైన చర్య అని ఆమె మండిపడ్డారు. దీనికి వారు ఏ కారణం చెప్పినా సమర్థనీయం కాదన్నారు. అనేక దేశాలు ఇప్పుడు ఈ ఘర్షణలోకి లాగబడటం విషాదకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీపై కూడా ఆమె పరోక్ష విమర్శలు చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు సాగిలపడిన మన ప్రధాని మోదీ, కనీసం ఇప్పుడైనా యుద్ధ ప్రభావిత దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు ప్రియాంక పేర్కొన్నారు. మరోవైపు, ఖమేనీ హత్య తర్వాత పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్ ప్రతీకార దాడులతో బహ్రెయిన్, కువైట్, దుబాయ్, దోహా, రియాద్ నగరాల్లో పేలుళ్లు వినిపించాయి. యూఏఈ తన గగనతలాన్ని మూసివేయడంతో, అనేక మంది భారతీయులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించాలని భారత్ అడ్వైజరీలు జారీ చేసింది.

# వేసవి భగభగలు

మొదటి పేజి తరువాయి



ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి రెండో వారం నుంచే ప్రారంభమయ్యాయి. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో సాధారణం, అంతకంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో మాత్రం సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది వేసవి సీజన్‌లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. గతేడాది నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్యనున్న చలికాలంలో ఉష్ణోగ్రతలు భారీగా పతనం కావడం, ఎక్కువ రోజులు అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం, దీనికితోడు చలి తీవ్రత కూడా అధికంగా ఉండగా ఈ ఏడాది వేసవిలో ఇదే తరహాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం, వేడితో కూడుకున్న రోజులు ఎక్కువగా ఉండే అవకాశాలున్నట్లు నిపుణులు చెబుతున్నారు.

మార్చిలో తేలికపాటి వానలు...

రాష్ట్రంలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు ప్రస్తుతం సాధారణ స్థితిలోనే ఉన్నాయి. రానున్న మూడు రోజులు సాధారణ ఉష్ణోగ్రతలే నమోదవుతాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతాయని, ఈనెల రెండు, మూడో వారంలో పలుచోట్ల తేలికపాటి వర్షాలు నమోదు కానున్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈనెలాఖరు నుంచి ఉష్ణోగ్రతల పెరుగుదల వేగంగా ఉంటుందని ఏప్రిల్ మొదటి వారంలో ఉష్ణోగ్రతలు 40డిగ్రీలు దాటే అవకాశం ఉందని, ఈ సీజన్‌లో గరిష్టంగా 44 నుంచి 46డిగ్రీ సెల్సియస్ మధ్యలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. అదేవిధంగా భూపాలపల్లి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ సీజన్‌లో వడగాలులు కూడా ఎక్కువ రోజులు వీస్తాయని, వాతావరణంలో నెలకొన్న మార్పులుతో అత్యంత చలి, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు ఐఎండీ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజా వేసవి సీజన్‌పై ప్రాథమిక అంచనాలను ఐఎండీ నేడో, రేపో విడుదల చేయనుంది.

# మీకోసం నరక ద్వారాలు తెరిచి ఉంచుతున్నాం..

మొదటి పేజి తరువాయి

ఈ భీకర వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇరాన్ గంటల వ్యవధిలోనే తన ప్రతాపాన్ని చూపించింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్-4' పేరుతో ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్ జీసీ) అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలపై విరుచుకుపడింది. శత్రువులకు నరకం అంటే ఎలా ఉంటుందో చూపిస్తామని తీవ్ర హెచ్చరికలు చేసింది.

అమెరికా బేస్‌లే లక్ష్యంగా..

ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ ఐదో దశ దాడులను ముమ్మరం చేసింది. కువైట్‌లోని అబ్దుల్లా ముబారక్ ప్రాంతంలో ఉన్న అమెరికన్ నావల్ బేస్‌పై 4 బాలిస్టిక్ క్షిపణులు, 12 డ్రోన్లతో ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనలో బేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తిగా ధ్వంసమైందని, పలువురు అమెరికన్ సైనికులు మరణించారని సమాచారం. అటు హిందూ మహాసముద్రంలోనూ ఇరాన్ అలజడి సృష్టించింది. అమెరికా నౌకలకు ఇంధనం సరఫరా చేస్తున్న కంబాట్ సపోర్ట్ షిప్‌పై 'ఖద్ర 380' క్షిపణులతో దాడి చేసింది.

మరోవైపు, దుబాయ్‌లోని జెబెల్ అలీ యాంకరేజ్‌లో అమెరికాకు ఆయుధాలు చేరవేస్తున్న నౌకపై కూడా డ్రోన్ దాడులు జరిగాయి. ఈ దాడుల తీవ్రతకు దుబాయ్ ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. అంతకుముందు పామ్ ఐలాండ్, బుర్జ్ అల్ అరబ్ ప్రాంతాల్లోనూ దాడులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. పర్షియన్ గల్ఫ్ దేశాలతో పాటు ఇరాక్ కుర్దిస్తాన్‌లోని అమెరికా బేస్‌లపై కూడా ఇరాన్ ఎయిర్ ఫోర్స్ బాంబుల వర్షం కురిపించింది.

శత్రువులకు నరకమే..

తమ నాయకుడి మరణానికి ప్రతీకారంగా 'చరిత్రలోనే అత్యంత భయంకరమైన అఫెన్సివ్ ఆపరేషన్' చేపడతామని ఐఆర్ జీసీ హెచ్చరించింది. "శత్రువులకు నరక ద్వారాలు తెరిచి ఉంచుతాం.. ఇమామ్ హంతకులకు కచ్చితంగా శిక్ష పడుతుంది" అని టెలిగ్రామ్ వేదికగా ఇరాన్ సైన్యం ప్రకటించింది. అమెరికా మిత్రదేశాలైన యూఏఈ, కతార్‌లలోనూ పేలుళ్ల శబ్దాలు వినిపించడంతో ఆయా దేశాలు ఆందోళన చెందుతున్నాయి. శత్రువులకు సహకరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ పరోక్షంగా హెచ్చరించింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అంటోనియో గుటెరెస్ స్పందించారు. తక్షణమే హింసను ఆపాలని, లేదంటే ప్రపంచ భద్రతకే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. అటు రష్యా, యూరోపియన్ యూనియన్ కూడా ఇరు పక్షాలు సంయమనం పాటించాలని కోరాయి. ఏది ఏమైనా ఖమేనీ మరణం తర్వాత మధ్యప్రాచ్యంలో పరిస్థితులు పూర్తిగా అదుపు తప్పినట్లు కనిపిస్తోంది.

## ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ప్రయోగించిన ఆయుధాలు ఇవే!

ఢిల్లీ: అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో అత్యాధునిక, విధ్వంసకర ఆయుధాలను ప్రయోగించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం ఈ దాడులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించినట్లు వెల్లడైంది. ఈ దాడుల్లో ప్రధానంగా 'టోమహాక్' క్రూయిజ్ క్షిపణులు, సరికొత్త 'లూకాస్' సూసైడ్ డ్రోన్లు కీలక పాత్ర పోషించాయి. చరిత్రలోనే అత్యంత సంక్లిష్టమైన ఈ ఆపరేషన్‌లో భూమి, ఆకాశం, సముద్రం నుంచి ఏకకాలంలో లక్ష్యాలను ఛేదించేందుకు ఈ ఆయుధాలను సమర్థంగా ఉపయోగించారు.

టోమహాక్ క్షిపణుల విధ్వంసం

అమెరికా యుద్ధనౌకల నుంచి ప్రయోగించిన టోమహాక్ క్రూయిజ్ క్షిపణులు ఈ ఆపరేషన్‌లో పెను విధ్వంసం సృష్టించాయి. రేథియాన్ కంపెనీ తయారు చేసే ఈ క్షిపణులు సుమారు 1,600 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలవు. రాడార్లను తప్పించుకుని, శత్రు రక్షణ వ్యవస్థలను దాటుకుని ప్రయాణించడం వీటి ప్రత్యేకత. సుమారు 13 లక్షల డాలర్ల విలువైన ఒక్కో క్షిపణి, నిర్దేశిత లక్ష్యాన్ని నేరుగా తాకి పూర్తిగా నాశనం చేయగలదు. ఇటీవల యెమెన్‌లోని హౌతీల స్థావరాలపై కూడా అమెరికా వీటిని ప్రయోగించింది.

తొలిసారిగా లూకాస్ సూసైడ్ డ్రోన్లు

ఈ యుద్ధంలో అమెరికా మొట్టమొదటిసారిగా 'లూకాస్' (లో-కాస్ట్ అన్‌మ్యాన్డ్ కంబాట్ ఎటాక్ సిస్టమ్) అనే సూసైడ్ డ్రోన్లను రంగంలోకి దించింది. ఇరాన్ వినియోగించే షాహెద్ డ్రోన్ల తరహాలో తక్కువ ఖర్చుతో వీటిని రూపొందించారు. అరిజోనాలోని స్పెక్టర్‌వర్క్స్ కంపెనీ తయారు చేసిన ఈ డ్రోన్ల విలువ ఒక్కొక్కటి సుమారు 35,000 డాలర్లు మాత్రమే. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ప్రాచుర్యం పొందిన 'అఫోర్డబుల్ మాస్' (తక్కువ ధరలో భారీ ఉత్పత్తి) వ్యూహంలో భాగంగా వీటిని అభివృద్ధి చేశారు. తక్కువ ఖర్చుతో వేల సంఖ్యలో ప్రయోగించి శత్రువును ఉక్కిరిబిక్కిరి చేసే వీలుంటుంది.

స్టెల్త్ ఫైటర్లు, ఇతర ఆయుధాలు

ఈ వైమానిక దాడుల్లో రాడార్లకు చిక్కని ఎఫ్-35 స్టెల్త్ ఫైటర్ జెట్లు, ఎఫ్/ఏ-18 ఫైటర్ జెట్లు కూడా పాల్గొన్నాయి. ముఖ్యంగా ఐదో తరం ఎఫ్-35 జెట్లు శత్రు రాడార్ వ్యవస్థలను గుర్తించి, వాటిని నాశనం చేసే ప్రత్యేక క్షిపణులను మోసుకెళ్లాయి. వీటితో పాటు భూమి నుంచి ప్రయోగించే హిమార్స్ (హెచ్ఐఎంఏఆర్ఎస్) రాకెట్ సిస్టమ్‌లను కూడా ఈ ఆపరేషన్‌లో ఉపయోగించారు. అమెరికా యుద్ధ మంత్రి పీట్ హెగ్సెత్ ఈ ఆపరేషన్‌ను 'చరిత్రలోనే అత్యంత కచ్చితమైన, సంక్లిష్టమైన వైమానిక దాడి'గా అభివర్ణించారు. ఈ దాడులకు ప్రతీకారంగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్, అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. ఇరాన్ అణుకార్యక్రమంపై చర్చలు విఫలమైన నేపథ్యంలో జరిగిన ఈ ఘటనతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి.

## సీఎం చంద్రబాబును కలిసిన నూతన సీఎస్ సాయి ప్రసాద్

### నూతన సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన సాయి ప్రసాద్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా (సీఎస్) బాధ్యతలు స్వీకరించిన సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర పరిపాలనా యంత్రాంగానికి అధిపతిగా బాధ్యతలు స్వీకరించినందుకు ఆయనను అభినందించారు. వీరిద్దరి మధ్య కాసేపు భేటీ జరిగింది. మరోవైపు, ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక బాధ్యతలు చేపట్టిన మరో అధికారి కూడా చంద్రబాబును కలిశారు. సీఎంకు ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమితులైన విజయానంద్ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# సైకిల్‌పై సాహస యాత్ర.. జర్మనీ యువకుడి అరుదైన ప్రయాణం



కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ మార్చ్ 1:ప్రపంచాన్ని చుట్టివచ్చే లక్ష్యంతో జర్మనీకి చెందిన యువకుడు మ్యాక్స్ (36) సైకిల్‌పై సాగిస్తున్న సాహస యాత్ర స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. సంవత్సరం కాలంగా కొనసాగుతున్న తన ప్రయాణంలో భాగంగా ఆదివారం కళ్యాణదుర్గం నియోజకవర్గం కందుకూరు మండలం నుంచి కదిరిదేవరపల్లి వైపు ఆయన ప్రయాణించారు.గ్రామస్తులు ఆపి మాట్లాడగా, సైకిల్ ప్రయాణం తనకు ఎంతో ఇష్టమని, దేశాలురాష్ట్రాలుగ్రామాలను ప్రత్యక్షంగా చూసి అక్కడి సంస్కృతి, జీవన విధానాన్ని తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ యాత్రను ప్రారంభించానని తెలిపారు. అనుభవాల కోసం, కొత్త పరిచయాల కోసం ఈ ప్రయాణం కొనసాగిస్తున్నానన్నారు.ఇక్కడి నుంచి మంత్రాలయంకు వెళ్లి, అక్కడి నుంచి పూణేకు చేరుకుంటానని చెప్పారు. మ్యాక్స్ ధైర్యసాహసాలను గ్రామస్తులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్వాడీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది:కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల నియోజకవర్గం (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) 2026.మార్చి. 1:అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారంపై ఇప్పటికే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ రోజు పూసపాటిరేగ మండలం వెంపడం గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు ఈ విషయాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలో తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి, నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలిపారు. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి సన్యాసినాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జులు పిన్నింటి శ్రీనివాసరావు, దొంగ భూలోక, టిడిపి నాయకులు ఇజ్జిరోతు ఈశ్వరరావు, కొరటాల ప్రసాద్ రావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15 వ వార్డులో టౌన్ ఇంచార్జ్ డా చిక్కాల వరలక్ష్మి అధ్యక్షతన జనసేన ఉద్యమీ మెంబర్షిప్



కాకినాడ జిల్లా పిఠాపురం మార్చి1 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ సూచనలతో పిఠాపురం జనసేన పార్టీ టౌన్ ఇంచార్జ్ డాక్టర్ చిక్కాల వరలక్ష్మి రమణారావు మరియు వైస్ ఇంచార్జ్ బాలిపల్లి అనిల్ ఆధ్వర్యంలో ఇంటింటికి జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం 15వ వార్డ్ మోహన్ నగర్ వార్డ్ ఇంచార్జ్ కాకి సింహాద్రి వార్డు కమిటీ సభ్యులు అధ్యక్షతన వార్డు పరిశీలన మరియు ఉద్యమి సభ్యత్వం పై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా టౌన్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వరలక్ష్మి రమణ రావు మాట్లాడుతూ జనసేన మెంబర్షిప్ డ్రైవ్ మరియు మెంబర్ టు లీడర్షిప్ యొక్క ఆవశ్యకతను తెలుపుతూ జీవితానికి భద్రత అవసరం అని అది జనసేన ద్వారా వస్తుందని అన్నారు. దీని ద్వారా మీ సమస్యలను మీరే పరిష్కరించే దిశగా జనసేన పార్టీ ముందుకు తీసుకెళుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 15వ వార్డు ఇంచార్జ్ కాకి సింహాద్రి,కోలా వీరబాబు,వార్డు మెంబర్స్ వి.శివ, ఎం.లోవరాజు,కె.సత్యవేని,జి.వీరబాబు,గణేష్,జి.దుర్గాప్రసాద్,శివసూర్య,జనసేన నాయకులు, జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.


## టౌన్ ఇంచార్జ్ డాక్టర్ చిక్కాల వరలక్ష్మీ టిడ్కో ప్లాట్స్ లో సమస్యల పరిష్కారానికి పర్యటన



కాకినాడ జిల్లా పిఠాపురం మార్చి 1 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్) పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు జనసేన పార్టీ పిఠాపురం టౌన్ ఇంచార్జ్ డాక్టర్ చిక్కాల వరలక్ష్మీ రమణారావు 30 వార్డుల పర్యటనలో 15వవార్డ్ మోహన్ నగర్ పర్యటన అనంతరం మరియు టిడ్కో ఇల్లులు ప్లాట్స్ ను సందర్శించి ఆ ప్లాట్స్ లో సమస్యలను అక్కడ నివసిస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె ప్రధాన సమస్య డ్రైనేజీ వ్యవస్థ మరియు అపార్ట్మెంట్స్ లో లీకేజ్ వంటి సమస్యలు ఉన్నాయని అలాగే బ్యాంకు వారు ఈఎంఐ లను సక్రమంగా చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపి వారి సమస్యలను తీర్చడం జరుగుతుందని ఈ సమస్యలన్నీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని వెనువెంటనే ప్రతి సమస్య పైన పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.టిడ్కో లబ్ధిదారులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గెలిపించుకున్నాం ఆయన మా సమస్యలు తీరుస్తారని నమ్మకం మాకు ఉందని అందుకొరకే జనసేన పార్టీ ప్రజల కోసం పోరాడుతుందని మా సమస్యలపై పరిష్కారం చూపుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 15వ వార్డు ఇంచార్జ్ కాకి సింహాద్రి,కోలా వీరబాబు,వనంవీరబాబు,ఎస్.వెంకటేశ్వరరావు,బోచులశ్రీను,దుర్గాప్రసాద్,వార్డు మెంబర్స్ వి.శివ, ఎం.లోవరాజు,కె.సత్యవేని,జి.వీరబాబు,గణేష్,జి.దుర్గాప్రసాద్,శివసూర్య,జనసేన నాయకులు, జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ బాధితుడికి 'ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్' అండ:

### తన వంతుగా రూ. 34,780 ఆర్థిక సాయం చేసిన ఇన్ఫినిటీ చారిటబుల్ చైర్మన్ బద్దే నాయక్ ఎల్



కళ్యాణదుర్గం ఇంచార్జ్ ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ రిపోర్టర్ బి గోవిందు మార్చ్ 1:కళ్యాణదుర్గం,ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో తాము ఎప్పుడూ ముందుంటామని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరోసారి నిరూపించుకున్నారు.కంబదూరు మండలం పి.వెంకటాంపల్లి గ్రామానికి చెందిన గుజ్జల కరియప్ప అనే వ్యక్తికి ఆరు నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో, ఆయన కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో కూరుకుపోయింది. గుజ్జల కరియప్ప అనారోగ్యానికి గురైనప్పటి నుండి అనంతపురం పట్టణంలోని సన్ రే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే ఉన్న ఆస్తులు అమ్మి, అప్పులు చేసి చికిత్స చేయించామని, ఆర్థిక భారం మితిమీరిపోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ కావాలంటే కట్టాల్సిన రూ. 34,780/- బకాయి చెల్లించలేని స్థితిలో వారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించారు.

**ట్రస్ట్ స్పందన :**

కుటుంబ దీనస్థితిని గమనించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ తక్షణమే స్పందించింది. ఆసుపత్రి యాజమాన్యం పేరు మీద రూ. 34,780/- చెక్కును అందజేసి, బకాయిలను క్లియర్ చేయడమే కాకుండా గుజ్జల కరియప్ప ని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయించి క్షేమంగా ఇంటికి పంపించారు.ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు సురేష్ కుమార్ (ట్రస్ట్ వైస్ చైర్మన్)హరీష్ (కార్యదర్శి)అబ్దుల్ వాహబ్ సభ్యులు: తిప్పేస్వామి, మహేష్, రాము, ఓబులేష్, రామాంజినేయులు.తమ కష్టకాలంలో అండగా నిలిచిన ట్రస్ట్ సభ్యులకు గుజ్జల కరియప్ప కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు.

# భీభత్సం: కళ్యాణదుర్గం వద్ద కారు-ఆర్టీసీ బస్సు ఢీ.. ముగ్గురు కర్ణాటక వాసుల దుర్మారణం!

**ప్రమాద దృశ్యాలు పైన చూడవచ్చు**





కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ మార్చ్ 1:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం గూబనపల్లి సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వెళ్తున్న కారు మరియు ఆర్టీసీ బస్సు ఒకదానికొకటి బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఒక మహిళ ఉన్నట్లు సమాచారం.ప్రమాద వివరాలు:అందిన సమాచారం మేరకు, కర్ణాటక రిజిస్ట్రేషన్ కలిగిన మారుతి టూర్ ఎస్ (మారుతి టూర్ ఎస్ ) కారు మరియు ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జయింది. మృతులంతా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు.

**కారు వివరాలు(ఆర్.సి ఎక్స్‌ట్రాక్ట్ ఆధారంగా):**

ఎల్ వాహన నంబర్: కె.ఏ 01 ఏ.హెచ్ 9760 యజమాని పేరు: హనుమంత సి(హనుమంతు సి)

చిరునామా: బెంగళూరు (జె.పి నగర్, 8వ ఫేజ్)రిజిస్ట్రేషన్ కార్యాలయం: బెంగళూరు సెంట్రల్ ఆర్టీవో

**కన్నీరు మున్నీరుగా బంధువులు:**

సంతోషంగా ప్రయాణం సాగిస్తున్న ఆ కుటుంబంలో ఈ ప్రమాదం తీరని శోకాన్ని నింపింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆరా తీస్తున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**గమనిక:**

అతి వేగం ఆయువు తీస్తుంది. రహదారి నిబంధనలు పాటించండి, ప్రాణాలను కాపాడుకోండి

## 2029లో కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు..



దేవరకద్ర మార్చ్ 1 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్: 2029 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ కావడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి ఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనివాసులు అన్నారు. ఆయన ఆదివారం ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ తో మాట్లాడారు వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం మళ్లీ ఖాయమని ఆయన అన్నారు. బీసీల పట్ల రాహుల్ గాంధీ అనుకూలంగా ఉన్నారని ఆయన అన్నారు. వికారాబాద్లో సోమవారంజరిగే రాహుల్ గాంధీ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## 12 వార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తా.. మున్సిపల్ వైస్ చైర్మన్ యుగేందర్ రెడ్డి ..



దేవరకద్ర మార్చ్ 1 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్: దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 12 వార్డ్ అభివృద్ధి కోసం తాను నిరంతరంగా కృషి చేస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, అన్నారు. ఆయన ఆదివారం ఆర్టిఐ న్యూస్ తో మాట్లాడారు. ఎన్నికల్లో తనను వార్డ్ కౌన్సిలర్గా గెలిపించినందుకు ప్రజలకు ఆయ న కృతజ్ఞతలు తెలిపారు. వార్డ్ లో ఏ సమస్యలు ఉన్నా కూడా వాటిని అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు. వార్డ్ అభివృద్ధి కోసం తనకు అందరు కూడా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. తాను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.

## గ్రామ అభివృద్ధికి ముందడుగు కేశవపట్నంలో రోడ్డు విస్తరణకు శ్రీకారం



కరీంనగర్ జిల్లా, మార్చి 01, ఆర్టిఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ ప్రతినిధి:శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామంలో రోడ్డు వెడల్పు కార్యక్రమానికి ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు.గ్రామ అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా, స్వచ్ఛందంగా గ్రామపంచాయతీ ముందుకు వచ్చి రోడ్డు విస్తరణకు అవసరమైన స్థలాన్ని అందించేందుకు అంగీకరించిన ఇళ్ల గోడలనే తొలగిస్తున్నట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ విజయ్, వార్డ్ సభ్యులు కిరణ్, సుధాకర్, మొహినుద్దీన్, గ్రామస్తులు శ్రీనివాస్, తిరుపతి తదితరులు కలిసి ప్రారంభించారు. పూర్తి స్థాయిలో రోడ్డు వెడల్పు పనులను త్వరలోనే పూర్తి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ములుకనూరు సంఘములో సంఘ సభ్యుల పిల్లలకు ప్రోత్సాహక బహుమతుల పంపణీ కార్యక్రమము



భీమదేవరపల్లి మండలం ప్రతినిధి/బుగ్గ సుధీర్ కుమార్/మార్చి01(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)భీమదేవరపల్లి తేది:01-03-2026 ఆదివారము రోజున ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా సంఘ సభ్యుల పిల్లలు ఎంసెట్-2025 మొదటి సంవత్సరము విద్యార్థిని, విద్యార్థులకు (మెడిసిన్, డెంటల్, ఫార్మా-డి రూ.21,000/- మరియు ఇంజనీరింగ్, బీఫార్మసీ, బి.ఎస్.సి అగ్రికల్చర్/హార్టికల్చర్/నర్సింగ్ రూ.16,000/-) 90 మందికి రూ.14,69,000/-ల ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేయడము జరిగినది. స్కాలర్ షిప్పుల కార్యక్రమమునకు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు సంఘము నిర్వహించుచున్న కార్యకలాపములను తెలుపు డాక్యుమెంటరీ మరియు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వారికి అవగాహన కల్పించనైనది, ఈ ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని 2008 లో ప్రారంభించి, 2008 నుండి 2025 వరకు - 1458 విద్యార్థిని, విద్యార్థులకు ఇప్పటి వరకు రూ.1,39,22, 500.00లు పంపిణీ చేయడము జరిగినది. ఇట్టి కార్యక్రమములో సంఘ జనరల్ మేనేజర్ యం. రాం రెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు గజ్జి వీరయ్య, సంఘ కార్యవర్గ సభ్యులు ఈర్ల మూగయ్య, కంది రవిందర్ రెడ్డి, అంబాల రాములు, బేల కనుకమ్మ, చెవ్వల్ల బుచ్చయ్య, గుగ్లోతు బాషు, బొల్లపెల్లి వీరా రెడ్డి, కర్రె మహేందర్, మంద శ్రీనివాస్, బొల్లంపెల్లి కుమారస్వామి, గనెవేన శ్రీనివాస్, గుర్రాల భాస్కర్ రెడ్డి, కాసిరెడ్డి వసంత మరియు సంఘ సభ్యులు పాల్గొనడము జరిగినది.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: ఎస్పీ డాక్టర్ వినీత్.

### ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు జిల్లాలో నిషేధం. ఎస్పీ డాక్టర్ వినీత్




మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 1 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్:శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా లిఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ మార్చ్ 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారులకు ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి తో జోహార్లు అర్పించిన భీమదేవరపల్లి మాదిగ నాయకులు



భీమదేవరపల్లి మండలం ప్రతినిధి/బుగ్గ సుధీర్ కుమార్/మార్చి 01(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) ఎం ఆర్ పి ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరులకు అంకితం - పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ.మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు... కన్నీటి నివాళు లు.అది తరతరాల జాతిని చీకటి పారదోలుతూ జాతికి వెలుగులు తీసుకొచ్చింది. ఈ వెలుగులు సాధించడం కోసం నడిచిన పోరుబాటలో అనేకమంది బిడ్డలు అసువులు బాసారు . ఈరోజు సాధించిన వర్గీకరణ ఫలాలను భవిష్యత్తు తరాలకు అందిస్తున్నటువంటి మీ త్యాగాల అమరత్వానికి జోహార్లు అర్పిస్తూ జాతి యావత్తు మీ యొక్క ఆశయాలతో ముందుకు సాగుతూ జాతీయా వత్తు మిమ్మల్ని స్మరిస్తూ

**జీవితాంతం రుణపడి ఉంటుంది .**

**జోహార్లు మాదిగ అమరవీరులకు..!**

**జోహార్లు ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన దండోరా ముద్దుబిడ్డలకు..!!**

కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సంఘాల భీమదేవరపల్లి మండల నాయకులు ఎం ఎల్ ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధుకర్ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ భీమదేవరపల్లి పార్నందుల సురేష్ ముల్కనూరు గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుమూరి రాజు ముల్కనూరు గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్ సమ్మక్క సారక్క జాతర మాజీ చైర్మన్ మాడుగుల అశోక్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఆర్ బిక్షపతి అంబాల చక్రపాణి భీమదేవరపల్లి అంబేద్కర్ సంఘం కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్ తూముల స్వామి అంబేద్కర్ సంఘ నాయకులు బుగ్గ సుధీర్ కుమార్ తాడూరి చిరంజీవి మాడుగుల శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్క స్వైరవిహారం..!

**8 మంది పై దాడి చేయటంతో తీవ్ర గాయాలు జనం పైకి దూసుకరావటంతో. భయంతో పరుగులు.**

**బాధితులను పరామర్శించిన డీపీవో, డీయం అండ్ హెచ్ వో వెంటబడి హతమార్చిన స్థానిక యువత.**



పాలేరు మార్చి 01. ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్. (ప్రతినిధి)ఓ పిచ్చి కుక్క శనివారం సైర్వ విహారం చేసి. 8 మందిని గాయపరిచింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ముజ్జుగూడెం లో శనివారం పిచ్చి కుక్క సైర్వ విహారం చేయటంతో ప్రజలు పరుగులు తీశారు. గ్రామంలో రహదారి వెంట ఉన్న బీ.వెంకటేశ్వర్లు (65), అక్బర్ (16), బుర్రయ్య (65), ఆక్షయకుమార్ (19), జాహిద్ (9), ఎస్.కె.రెహాన్(12), వీరయ్య (70) లపై దాడి చేసి విచక్షణారహితంగా గాయపరిచింది. రోడ్ల వెంట వెళ్లే వారి పై పిచ్చి కుక్క దాడి చేసేందుకు రాగ ప్రజలు పరుగులు తీశారు. గ్రామస్తులు వెంటపడటంతో ఆచార్లగూడెం వైపు కుక్క పరుగులు తీసింది. అదే సమయంలో ఆచార్లగూడెం కు చెందిన యాదయ్య (45) వాకింగ్ కు వస్తుండటంతో వెంటపడి తీవ్రంగా గాయపరిచింది. స్థానిక యువత పిచ్చి కుక్క వెంట పడి హతమార్చటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.బాధితులను స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. కాగా వీరయ్య అనే వ్యక్తి కి తీవ్ర గాయాలు కావటంతో ప్రధమ చికిత్స చేయించి ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్ కు తరలించారు.విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనుదీఫ్ దురిశెట్టి జిల్లా అధికారులను అప్రమతం చేశారు. వెంటనే జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి బాధితులను పరామర్శించారు.వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన ఇంజక్షన్లు, మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం ముజ్జుగూడెం గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. కుక్కల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధి కుక్కలను పట్టించి సుదూర ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు అప్రమతంగా ఉండాలని ఆదేశించారు. పంచాయతీ సర్పంచ్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య. వైద్యాధికారి డాక్టర్.మంగళ, ఆయా పంచాయతీ సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, కొలికపొంగు ఉప్పలమ్మ, బొడ్డు వసంత,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచంద్ర రావును మర్యాదపూర్వకంగా కలిసిన.!

**నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పొగర్తి సుధాకర్..!**



పాలేరు మార్చి 01 ఆర్టిఏ ఎక్స్ప్రెస్ న్యూస్ (ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పొగర్తి సుధాకర్ ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నేలకొండపల్లి మండలంలోని పార్టీ నిర్మాణం,కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకొని అభినందించడం జరిగింది , పొగర్తి సుధాకర్ తో పాటు పార్టీ నాయకులు సీనియర్ భువనాసి దుర్గారావు, నాయకులు మల్లేబోయిన గోవిందరావు,కందరబోయిన వెంకటరమణ, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి,మూడు రమేష్, తోగిటి నాగచారి, తంగెళ్ల సతీష్,అల్లు కృష్ణారావు, తేజవత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## క్రిమిసంహారక మందు సేవించిన వ్యక్తి పరిస్థితి విషమం



కరీంనగర్ జిల్లా, మార్చి 01 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ప్రతినిధి):కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది.గ్రామస్తుల సమాచారం ప్రకారం, మొలంగూర్ గ్రామానికి చెందిన గంగాధర స్వామి అనే వ్యక్తి తన నివాసంలో క్రిమిసంహారక మందు సేవించాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అత్యవసర సేవా సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించారు.అనంతరం అతన్ని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా మరొక ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఎరుకల కుటుంబానికి న్యాయం చేయాలి రామాలయం పేరిట వెలివేత ప్రయత్నాలు అన్యాయం



మంథని, మార్చి 01 (ఆర్టీఐ ఎక్స్ప్రెస్ న్యూస్):పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో ఎరుకల కేతిరి సారయ్యఎల్లమ్మ కుటుంబం గత 40 సంవత్సరాలుగా ఊరి బయట నివాసం ఉంటోంది. ఈ క్రమంలో కొంతమంది వ్యక్తులు రామాలయం నిర్మాణం పేరుతో ఆ కుటుంబం నివసిస్తున్న స్థలాన్ని విడిచిపెట్టాలని బెదిరింపులకు పాల్పడుతూ గుడిసెను కూలగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. ఈ విషయమై వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ, రాష్ట్ర కన్వీనర్ అంబాల శారద, రాష్ట్ర కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప, మొగులోజు శారదతో పాటు పెద్దపల్లి జిల్లా ప్రజాసంఘాల నాయకులు ఆ కుటుంబం నివసిస్తున్న స్థలాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ, 40 సంవత్సరాల క్రితం అప్పటి గ్రామ సర్పంచ్ వెంకట్రావు తనకు పనికిరాని నాలుగు గుంటల భూమిని ఎరుకల కుటుంబానికి నివాసం కోసం ఇచ్చారని తెలిపారు. అప్పటి నుంచి ఆ కుటుంబం అక్కడ గుడిసె ఏర్పాటు చేసుకుని పందులు పెంచుకుంటూ జీవనోపాధి పొందుతోందన్నారు. ఇటీవల రామాలయం నిర్మాణం పేరుతో కొందరు వ్యక్తులు ఎరుకల కుటుంబం అక్కడ ఉండకూడదనే ఉద్దేశంతో వేధింపులకు గురి చేస్తున్నారని, గతంలో కుటుంబ సభ్యులు లేని సమయంలో గుడిసెను తగలబెట్టిన ఘటనలో 30 పందులు సజీవదహనం అయ్యాయని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయం అందలేదని విమర్శించారు. కొంతమంది గ్రామ పెత్తందారులు కలిసి వివక్షపూరిత దృక్పథంతో రాముని గుడి పేరిట ఆ కుటుంబాన్ని గ్రామం నుంచి వెలివేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇది మానవ హక్కుల ఉల్లంఘన అని పేర్కొన్నారు. సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఎరుకల కుటుంబాన్ని వెలివేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే దానం ఇచ్చిన స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కేపీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడ మాయం? చెత్త బావి నీళ్లతో ప్రాణాల జూదం ఆడుతున్న కొమ్మగూడ ప్రజలు

**ముప్పై ఏళ్ల అభివృద్ధి మోసం బహిర్గతండ నిధుల మాయపై అధికారులకు గుండెల్లో దడ పుట్టించే ప్రశ్నలు**



సిర్పూర్ టి మండలం మార్చ్ 01 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (టి) మండలం పరిధిలో డోర్పల్లి గ్రామపంచాయతీకి చెందిన కొమ్మగూడ గ్రామంపేరుకు మాత్రమే అభివృద్ధి పథకాల జాబితాలో ఉన్నా, వాస్తవానికి ప్రాథమిక సదుపాయాల కోసం ఇంకా అరణ్యరోదన చేస్తున్న దుస్థితిలో ఉంది. మిషన్ భగీరథ పేరుతో కోట్లాది రూపాయల ఖర్చులు ప్రకటించిన ప్రభుత్వ యంత్రాంగం, ఈ గ్రామానికి మాత్రం చుక్కనీళ్లు కూడా అందించలేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.గ్రామానికి చెందిన ఉంర్డి విజయ్, దుర్గం కాశీనాథ్, దుర్గం సంజీవ్, రామ్టెంకి కచురు, ఉంర్డి తుకారం తదితరులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, “మా పాతవాడలో మిషన్ భగీరథ పైపులు ఉన్నాయా? లేక పేపర్లలోనే ఉన్నాయా? అధికారులు చెప్పాలి. పథకం గొప్పదని చెప్పి ప్రచారం చేసుకున్నారు కానీ మా దాహం మాత్రం తీరలేదు” అని మండిపడ్డారు.

**చెత్తతో నిండిన బావే జీవనాధారం ఇదేనా అభివృద్ధి**



గ్రామంలో దశాబ్దాల కిందట తవ్విన ఓ పాత బావి మాత్రమే ప్రస్తుతం ప్రజలకు ఆధారంగా మారింది. ఆ బావిలో చెత్త చెదారం పేరుకుపోయి, నీరు పూర్తిగా కలుషితమై దుర్వాసన వస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు. అయినా దిక్కులేక ఆ నీళ్లతోనే స్నానం చేయడం, కొన్నిసార్లు తాగునీటిగానూ వినియోగించడం జరుగుతోందని వారు వాపోతున్నారు.ఆ బావి నీటితో స్నానం చేసిన పలువురు చర్మ వ్యాధులు, జ్వరాలు, వైరల్ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నారని ఆరోపిస్తున్నారు. “పిల్లలు జ్వరాలతో వణికిపోతున్నారు. వృద్ధులు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. మా ఆరోగ్యాన్ని కాపాడాల్సిన వారు మమ్మల్ని మౌనంగా మరణశిక్ష విధిస్తున్నారా?” అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

**వినతులు ఫిర్యాదులు ఫలితం సున్నా**

గ్రామపంచాయతీ కార్యదర్శి నుంచి మండల స్థాయి అధికారుల దాకా పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఎటువంటి స్పందన రాలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఫైల్స్‌లో మా సమస్యలపై సంతకాలు మాత్రమే పెరుగుతున్నాయి. నేలమీద మాత్రం ఒక్క మార్పు లేదు. మా జీవితం అధికారుల నిర్లక్ష్యానికి బలవుతోంది” అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**డోర్పల్లి గ్రామపంచాయతీలోని 30 ఏళ్ల నిధులు ఎక్కడ బహిరంగ విచారణకు డిమాండ్**

డోర్ పెల్లి గ్రామపంచాయతీ లోని ఆ గ్రామం మరియు కొమ్ముగూడ గ్రామం గత మూడు దశాబ్దాలుగా గ్రామ అభివృద్ధి పేరిట వచ్చిన నిధులపై పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రహదారులు సరిగా లేవు. తాగునీటి సదుపాయం లేదు. డ్రైనేజీ వ్యవస్థ లేదు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేదు. అయితే అభివృద్ధి నిధులు ఎక్కడ ఖర్చయ్యాయో అధికారులు వెల్లడించాలంటున్నారు.“మా గ్రామం పరిస్థితి చూస్తే ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదనే అనిపిస్తోంది. అయితే రికార్డుల్లో కోట్ల రూపాయలు చూపిస్తే, ఆ డబ్బు ఎవరి జేబుల్లోకి వెళ్లింది? బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే మేము పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం” అని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

**జిల్లా యంత్రాంగం మేల్కొంటుందా**

సిర్పూర్ (టి) నియోజకవర్గం పరిధిలోని ఈ గ్రామ పరిస్థితిపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. తాగునీటి సమస్యను అత్యవసరంగా పరిష్కరించడంతో పాటు, గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.“మేము అడుగుతున్నది విలాసవంతమైన సదుపాయాలు కాదు. కనీస మానవ హక్కులు మాత్రమే. స్వచ్ఛమైన నీళ్లు, ఆరోగ్యకరమైన జీవనంఇవి మా హక్కులు. మమ్మల్ని రెండో రకపు పౌరుల్లా చూడొద్దు” అని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు.అభివృద్ధి నినాదాలు సభలకే పరిమితమవుతాయా? లేక నిజంగా గ్రామాల దాకా చేరుతాయా? కొమ్మగూడ ప్రజల గోడు ఇప్పుడు అధికారుల గుండెల్లో దడ పుట్టించే ప్రశ్నగా మారింది. ఇకనైనా యంత్రాంగం స్పందిస్తుందా? లేక ఈ గ్రామం మరో ముప్పై సంవత్సరాలు కూడా ఇదే చీకట్లో మగ్గాలా? సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఇప్పుడు అధికారులదే.

# ప్రకృతికి ప్రతిరూపమే హోళీ..

దేవరకద్ర మార్చి 1 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ :హిందూ పురాణాల ప్రకారం హోళీ విశ్వవ్యాప్తంగా ప్రకాశించే ప్రకృతి పండుగ. ఈ పండుగ రోజున తేజం యొక్క వివిధ తరంగాలు విశ్వవ్యాప్తంగా పయనిస్తాయి. ప్రతి సంవత్సరం సాధారణంగా చలికాల సమప్త సమయంలో ఫాల్గుణ మాసంలో, వసంత ఋతువు ఆరంభ సమయంలో హోళీ పండుగను భారతదేశంలో జరుపుకుంటారు. సంస్కృత శాస్త్ర అధ్యయనాల్లో హోళీ అంటే దహించడం లేదా యజ్ఞం అర్థం సంభావిస్తుంది. ఈ పండుగ పురాణ నేపథ్య కథలో రాక్షస రాజైన హిరణ్యకశిపుడు తనను దేవుడిగా పూజించాలని కోరుకున్నాడు. కానీ తన తనయుడైన ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు కావడం చేత, కోపంతో హిరణ్యకశిపుడు తన చెల్లెలు హోలిక సహాయంతో ప్రహ్లాదుడిని అగ్నికి ఆహుతి చేయాలని ప్రయత్నించాడు. విష్ణు నామస్మరణతో భక్తుడైన ప్రహ్లాదుడు రక్షించబడ్డాడు. ఈ సమయంలో హోలిక దహనం అయ్యింది.

**కాబట్టి సంస్కృత శాస్త్రల పురాణాల ప్రకారం పురాణార్థాలు రెండు విధాలు.**

1) శబ్దార్థం హోళీ అనే పేరు హోలిక పురాణ పాత్ర పేరు. హోళిక దహనం సంఘటనను గుర్తు చేసుకుంటూ ఈ పండుగను హోళీ అని పిలుస్తారు. 2) బావార్థం హోళీ అంటే చెడుపై మంచి గెలుపుకు ప్రతీక. మరో కామదేవుని పురాణం ప్రకారం పార్వతీదేవి, పరమేశ్వరుని పరిణయమాడే సమయంలో పరమేశ్వరుడి తపస్సుకు భంగం కలిగించే విధంగా కామదేవుని సహాయం కోరుతుంది పార్వతిదేవి. కామదేవుని వల్ల పరమేశ్వరిని తపస్సుకు భంగం కలుగుతుంది. కోపోద్రిక్తుడైన పరమేశ్వరుడు తన త్రినేత్రాన్ని తెరిచి, కామదేవుని శరీరాన్ని బూడిద చేశాడు. కామదేవుని యొక్క భార్య రతి కోరిక మేరకు కామదేవుడిని మరలా బ్రతికిస్తాడు. ఈ సంఘటన సందర్భంగా హోళీ రోజున భోగి మంటలు వేసి ఘనంగా జరుపుకుంటారు. మన తెలుగు సీమపై వసంతోత్సవాలు ఘనంగా జరుపుకునేవారన్ని ప్రాచీన కవులైన నాచన సోమన్న అలభ్య కావ్యం వసంత విలాసం, మరియు జాజర పాటలతో, అష్టదిగ్గజ కవులలో ఒకరైన అలసాని మనుచరిత్ర వంటి ప్రముఖ గ్రంథాల ద్వారా తెలుస్తుంది. అదే విధంగా క్రీ.శ.590లో హర్షుడు సంస్కృత నాటక రచన రత్నావళి ద్వారా వసంతోత్సవాల వేడుకలు ఉల్లాసభరితంగా వర్ధిల్లిన్నాయని తెలుస్తుంది. మన త్రిలింగ దేశంలో (తెలుగు సీమ)లో ఈ పండుగను కాముని పున్నమి లేదా జాజిరి (జాజర) పండుగగా 10 రోజులపాటు జరుపుకుంటారు. దీనిలో చివరి 2రోజులు చాలా ప్రముఖమైనవి. ఈ తెలుగు సీమపై హోళీకి ముందు 9 రోజులపాటు జానపదులు జాజిరి పేరుతో, జాజర, కోలాటపాటలతో జానపదులు ఎలుగుబంటి వేషాధారణతో గడప, గడపలో ప్రదర్శనలిస్తూ, మహిళలు కాముని ఒక బాలిక శిరస్సుపై ధరించి కాముని పాటలతో



సంధ్యాకాల సమయంలో ఊరంతా తిరుగుతూ యాచించడం సాంప్రదాయం. నేటికీ 9వ రోజు రాత్రికి నిశీథ ముహూర్తంలో హోలిక అనే రాక్షసి బొమ్మను లేదా కామ దహనం చేయడంతో మరుసటి రోజు హోళీ పండుగ ప్రారంభమవుతుంది. వసంతకాలంలో ప్రకృతిలో సహజమైన మార్పులు రావడంతో అనేక వ్యాధులు వ్యాపిస్తాయని ప్రాచీన పల్లె ప్రజల నమ్మకం. కాబట్టి ప్రకృతి పరమైన మోదుగ పుష్పములు నారింజ-ఎరుపు రంగులో ఉంటాయి. ఈ పూలను ఎండబెట్టి లేదా నీటిలో నానబెట్టి సహజరంగును పూర్వీకులు తయారు చేయడం వలన ఈ మోదుగ పుష్పాలకు చర్మ రోగాలను తగ్గించి, శరీరాన్ని శుభ్రపరిచే గుణాలు ఉన్నాయి. కాబట్టి జానపదులు కులమతాలకతీతంగా పరస్పరం ఒకరికొకరు ఆనందానుభూతులతో, ప్రేమానురాగాల బంధాలతో తమ శరీరాలపై జల్లుకోవడం చేత చర్మ సమస్యలను నివారించేవన్ని ఆయుర్వేద గ్రంథాలు తెలుపుతున్నాయి. యజ్ఞ, యాగాలలో మోదుగ కట్టెలను ఉపయోగించడం శుభసూచకంగా వేదశాస్త్రల అధ్యయనం ద్వారా తెలుస్తుంది. నేటి ప్రపంచికరణ వలన రసాయన రంగులు మోతాదుకు మించి జల్లుకోవడం చేత క్యాన్సర్ వంటి కారకాలకు కారణమవుతూ, పర్యావరణాన్ని పాడుచేస్తున్నాయి. పశుపక్ష్యాధులకు ప్రబలినటువంటి వ్యాధులను నివారించడానికి మోదుగ పుష్పముల ఆయుర్వేదాలతో చికిత్స చేయడం నేటికీ గ్రామీణ, పల్లె ప్రాంతాల్లో చూడవచ్చు అని ఓయూ పరిశోధక విద్యార్థి దండు మోహన్ బాబు అన్నారు.

# సుప్రీంకోర్టు రణగర్జన జర్నలిస్టులను బెదిరిస్తే జైలు తప్పదు!

**ఐదేళ్ల కఠిన కారాగారం, రూ.50 వేల జరిమానా మీడియా స్వాతంత్ర్యంపై దాడులకు న్యాయపు ఉక్కుపాదం**


ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, మార్చ్ 01 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)సీనియర్ జర్నలిస్టు కొట్లాపల్లి బాబా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై పెరుగుతున్న దాడులు, బెదిరింపులు, తిట్టులు, శారీరక హింస, అక్రమ కేసుల నమోదులు వంటి సంఘటనలకు అడ్డుకట్ట వేయాలని సంకల్పంతో భారత అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పును వెలువరించింది. ఇకపై జర్నలిస్టులను బెదిరించినా, విధి నిర్వహణలో అడ్డంకులు కల్పించినా, దాడి చేసినా ఐదు సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించబడుతుందని స్పష్టం చేసింది.సీనియర్ జర్నలిస్టు కొట్లాపల్లి బాబా మాట్లాడుతూ, ఈ తీర్పు పాత్రికేయులపై జరుగుతున్న దౌర్జన్యాలకు గట్టి హెచ్చరికగా నిలుస్తుందని తెలిపారు. “మీడియా స్వేచ్ఛను కాపాడటంలో ఇది చారిత్రాత్మక మైలురాయి” అని ఆయన పేర్కొన్నారు.

**మీడియా అంటే ప్రజాస్వామ్య శ్వాస న్యాయస్థానం స్పష్ట సందేశం**

ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభమని, అది బలహీనమైతే ప్రజాస్వామ్యం కుదేలవుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జర్నలిస్టులు భయభ్రాంతులకు లోనుకాకుండా నిజాలను వెలుగులోకి తీసుకురావడం వారి రాజ్యాంగ హక్కు అని గట్టిగా పునరుద్ఘాటించింది. కలంపై దాడి అంటే ప్రజల సమాచార హక్కుపై దాడి చేసినట్టేనని న్యాయస్థానం వ్యాఖ్యానించింది.ఈ తీర్పు ద్వారా మీడియా స్వాతంత్ర్యానికి బలమైన రక్షణ కల్పించాలనే న్యాయస్థానం సంకల్పం స్పష్టమైంది. ఇకపై బెదిరింపులు, ఒత్తిళ్లు, అక్రమ కేసులతో పాత్రికేయులను మౌనం చేయాలనే ప్రయత్నాలకు చెక్ పడనుంది.

**అధికారుల నిర్లక్ష్యంపై కఠిన ప్రశ్నలు**

తీర్పులో ముఖ్యంగా పోలీస్ అధికారులు, ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నప్పటికీ ఎందుకు తక్షణ చర్యలు తీసుకోవడం లేదని న్యాయస్థానం ప్రశ్నించింది. అక్రమ కేసులు నమోదు చేసి మానసికంగా, వృత్తిపరంగా వేధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేసింది.మీడియా రక్షణలో విఫలమైన అధికారులపై కూడా కఠిన చర్యలు అవసరమని హెచ్చరించడం ఈ తీర్పులో మరో కీలకాంశంగా నిలిచింది. ఇది కేవలం శిక్ష విధానం మాత్రమే కాదుడ బాధ్యతను గుర్తుచేసే గట్టిపలుకు.



**జర్నలిస్టుల సంఘాల హర్షధ్వానాలు**

దేశవ్యాప్తంగా పలు జర్నలిస్టుల సంఘాలు, సీనియర్ పాత్రికేయులు ఈ తీర్పును హర్షాతిరేకాలతో స్వాగతించారు. “ఇకపై భయంతో కాక ధైర్యంతో పని చేయగలము. ప్రజలకు నిజమైన సమాచారం అందించడంలో అడ్డంకులు తగ్గుతాయి” అని వారు పేర్కొన్నారు.రాజకీయ ఒత్తిళ్లు, ప్రలోభాలు, బెదిరింపుల మధ్య కూడా నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులకు ఈ తీర్పు మానసిక బలాన్ని ఇస్తుందని అభిప్రాయపడ్డారు. కొంతమంది రాజకీయ నాయకులు కూడా దీనిని ప్రజాస్వామ్య విలువలకు అనుకూలమైన నిర్ణయంగా అభివర్ణించారు.

**భవిష్యత్తులో ప్రభావం దాడులకు అడ్డుకట్ట పడేనా**

నిపుణుల విశ్లేషణ ప్రకారం, ఈ తీర్పు అమల్లోకి వస్తే జర్నలిస్టులపై దాడులు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఇప్పటివరకు నిర్లక్ష్యంగా మిగిలిన అనేక ఘటనలకు ఇది గట్టి హెచ్చరికగా నిలుస్తుంది. రిపోర్టర్లు భయపడకుండా, ఒత్తిళ్లకు లోనుకాకుండా వాస్తవాలను వెలుగులోకి తీసుకురాగలరు.ప్రజలకు నిజమైన సమాచారం చేరడం మరింత సులభమవుతుంది. అసత్య ప్రచారాలు, సమాచార వక్రీకరణలకు అడ్డుకట్ట పడుతుంది. సమాచార హక్కు మరింత బలపడుతుంది.

**ప్రభుత్వం, పోలీస్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు**

తీర్పు ప్రకారం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ జర్నలిస్టుల రక్షణకు కట్టుబడి ఉండాలి. అక్రమ దాడులు, బెదిరింపులు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. తప్పు చేసిన వారిని వెంటనే గుర్తించి న్యాయపరమైన చర్యలు చేపట్టాలి.జర్నలిస్టుల భద్రతను నిర్ధారించడం ద్వారానే ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం అవుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు మీడియా స్వాతంత్ర్య చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచి, పాత్రికేయ వృత్తికి కొత్త ధైర్యం నింపనుంది.కలానికి న్యాయ కవచం ప్రజాస్వామ్యానికి నూతన శక్తిభయపెట్టే శక్తులపై న్యాయపు ఉక్కు ముష్టి బిగిసింది.బెదిరింపులకు బదులు శిక్ష దాడులకు బదులు న్యాయం మీడియా స్వేచ్ఛకు ఇది ఒక రక్షణ గోడ.జర్నలిస్టుల కలం ఇక మరింత ధైర్యంగా, మరింత ధాటిగా ముందుకు సాగనుంది.

# నూతన పాలకవర్గానికి ఘన సన్మానం



ఆత్మకూర్ మండల ప్రతినిధి/మార్చ్ 01(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పడిన ఆత్మకూరు మున్సిపాలిటీ పాలకవర్గమైన మున్సిపల్ చైర్మన్ జి నాగమణి, వైస్ చైర్మన్ నల్గొండ్ల శ్రీనివాసులు, ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కి మరియు కౌన్సిలర్లు జుబేదా బేగం, కోట్ల తిరుపతయ్య, లలిత, అల్లి శంకరమ్మ, దండు శ్రీనివాసులు, పుల్లరి భరత్, జిందె జ్యోతి, సద్దల తులసి లను ఆత్మకూరు పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ తరఫున ఘనంగా సన్మాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు మొగిలి శ్రీధర్ గౌడ్, శివానంద్, మాల రఘు, అశ్విన్ కుమార్, జిందె శ్రీను, ఎస్టిడి శ్రీను, బాలరాజు, అక్షర స్కూల్ నాగేశ్వర్, సురేష్, రామకృష్ణ, గోపాల్, సద్దల వెంకటరాములు, కోట్ల వెంకటేష్ పలువురు పాల్గొన్నారు.

# మండల ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడిగా పెంట సాంబయ్య ఎన్నిక



కరీంనగర్ జిల్లా, మార్చి 01 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి):శంకరపట్నం మండల ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడిగా మొలంగూర్ గ్రామానికి చెందిన పెంట సాంబయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పెసరి వీరార్జున్, కోశాధికారిగా గుండేటి సమ్మయ్యలను సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సాంబయ్య మాట్లాడుతూ మండలంలోని ఆర్ఎంపీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యులందరి సహకారంతో సంఘ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆర్ఎంపీలు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# యువతలో ఉత్తేజం నింపిన యూత్ వాలీబాల్ ఎంపికలు
## క్రీడలు క్రమశిక్షణకు,ఆత్మవిశ్వాసానికి ప్రతీకలు

లోకం నాగ మాధవి



భోగాపురం (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)2026.మార్చి.01:నెల్లిమర్ల నియోజకవర్గంలోని భోగాపురం జెడ్పీ హైస్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ యూత్ వాలీబాల్ ఎంపికల కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన వంటి విలువలను పెంపొందించే సాధనమని పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడంతో పాటు మానసిక ధైర్యం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే సామర్థ్యం కలిగి ఉన్నారని, అందుకు తగిన కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఆమె పాల్గొనడం క్రీడాకారుల్లో మరింత ఉత్తేజాన్ని నింపింది. యువ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఎంపికల్లో పాల్గొన్నారు. ఈ ఎంపికల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రాయలసీమ ఎత్తిపోతల సాధనే లక్ష్యం

## కడపలో గ్రేటర్ రాయలసీమ వైఎస్ఆర్సీపీ నాయకుల కీలక సమావేశం



కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ మార్చ్ 1:సమావేశంలో పాల్గొన్న మాజీ పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను కాపాడుకోవడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నడుం బిగించింది. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ, భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు ఆదివారం కడప నగరంలోని మేడా కన్వెన్షన్ హాల్‌లో గ్రేటర్ రాయలసీమ వైఎస్ఆర్సీపీ నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, సీమ ప్రయోజనాలను ఇతర రాష్ట్రాలకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. రాయలసీమకు ప్రాణప్రదమైన ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఈ ప్రాజెక్టు పనులు వేగంగా జరిగాయని, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ కక్షతో పనులను నిలిపివేసిందని నేతలు ఆరోపించారు. ఈ ప్రాజెక్టు సాధన కోసం ప్రజలను భాగస్వాములను చేస్తూ భారీ ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులతో పాటు ఉమ్మడి రాయలసీమ జిల్లాల కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పదవ తరగతి గిరిజన బాల బాలికలకు ఎన్ ఎస్ పీ ఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం



నరసరావుపేట: మార్చి -1(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ జిల్లా ప్రతినిధి ఎన్ వై రాజు)పదవ తరగతి చదువుతున్న గిరిజన బాలుర, బాలికల కోసం ముఖ్యంగా సైన్స్ కు సంబంధించిన ఎన్.ఎస్,పి.యస్ స్టడీ మెటీరియల్ ను అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘ నిర్వహణలో రాష్ట్రంలో నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయుల చేత తయారు చేయించడం జరిగిందని గిరిజన సంఘాల నాయకులు ఆదివారం తెలిపారు. పల్నాడు జిల్లా గిరిజన శాఖ అధికారి డి టి డబ్ల్యూ బి. గోవింద నాయక్ చేతుల మీదగా నరసరావుపేట పరిధిలో ఉన్నటువంటి తురకపాలెం నందు ఉన్న గిరిజన బాలుర, బాలికల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా గిరిజన వసతి గృహాల్లో చదువుతూన్న విద్యార్థులకు సైతం సైన్స్ మెటీరియల్ నాయకులు అందజేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణత కావాలని ఆకాంక్షించారు. చిలకలూరిపేట పట్టణ ములోని పురుషోత్తమ పట్నం శివారులోని గల గిరిజన గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సైన్స్ స్టడీ మెటీరియల్ ను నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. శేషారావు, బి.సౌభాగ్యస్వర్ణాల, ఉప ప్రధానోపాధ్యాయులు మేఘనాథ్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్,యువజన సమాఖ్య నాయకులు బి.రాంబాబు నాయక్, బి.కోటి, తోపాటు ఉపాధ్యాయులు హరుణ కుమార్,జి.జయలక్ష్మి వి.దుర్గా పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ కాలనీలో నూతన విద్యుత్ పోల్స్ ఏర్పాటు



కుప్పం,/ మార్చి 01 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో విద్యుత్ పోల్స్ సమస్యను కొన్ని రోజుల క్రితం మాజీ ఏఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, వార్డు టిడిపి ఇంచార్జ్ రవి, ఏఎంసీ డైరెక్టర్ ఇర్ఫాన్ పరిశీలించారు. కాలనీలో కరెంట్ పోల్స్ సమస్య అధికంగా ఉందని స్థానికులు పేర్కొన్న నేపథ్యంలో రెస్కో సిబ్బందిని పిలిపించి కాలనీలో ఏ మేరకు కరెంట్ ఫోల్స్ అవసరం ఉందని అంచనా వేశారు. త్వరలోనే కాలనీలో కరెంట్ పోల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని రెస్కో డైరెక్టర్ ఆర్ముగం హామీ ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో శనివారం ఎన్టీఆర్ కాలనీలో నూతన కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

# తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్‌ట.

ఏఐటీయూసీ ఉ. రాష్ట్ర సమితి సభ్యులుగా వేము రాంబాబు.




సత్తుపల్లి ఆర్సి / మార్చి 01( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సభ్యులుగా వేము రాంబాబు ఎన్నికయ్యారు. వరంగల్ లోని శ్రీరామ కళ్యాణ మండపంలో రాష్ట్ర తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మహాసభ వరంగల్ లో శనివారం జరిగింది సభకు రాష్ట్రం నలుమూలల నుండి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు భారీ ర్యాలీతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన మహాసభలో ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పెద్ద కోరుకొండి కి చెందిన వేము రాంబాబును రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు ఆయన ప్రకటించారు. తనకు అప్పగించిన బాధ్యతలను బట్టి వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం సమన్వయంతో కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన రాంబాబుకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ ,ఆసుపత్రి కార్మికులు, వివో ఏలు, మెప్మా రిసోర్స్ పర్సన్ లు, పాఠశాల స్వీపర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, పలువురు ప్రముఖులు ప్రజాప్రతినిధులు తోపాటు సిపిఐ మండల సమితి దయాకర్ రావు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# టాలెంట్ స్కూల్ విద్యార్థి ప్రతిభ....




సత్తుపల్లి ఆర్సి / మార్చి01( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):13వ ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి ధారవత్ హర్షిత్ కట 6 వ విభాగంలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ మరియు ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. ప్రథమ స్థానం సాధించడం పట్ల టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు గారు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ముందు ముందు మరిన్ని విజయాలు సాధించాలని, హర్షిత్ కు అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ యాజమాన్యం, కరాటే మాస్టర్స్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# చిన్నారులకు ఆశీర్వచనాలు...



చింతకాని మార్చి -1 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ ప్రతినిధి: మండలపరిధిలోనినాగులవంచ గ్రామానికి చెందిన కంభం నరేష్ - కృష్ణవేణి దంపతుల అక్షయ, మైత్రేయి చిన్నారులకు పలువురు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలోప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులను ఆశీర్వదించిన మధిర ప్రెస్ క్లబ్...



మధిర మార్చి -1 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ ప్రతినిధి:జర్నలిస్టు మిత్రులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు మనువళ్ళ పంచల బహుకరణ ఆదివారం వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు జరుగుతుండగా ఈ కార్యక్రమానికి మధిర ప్రెస్ క్లబ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు, కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, సెక్రెటరీ అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు లిక్కి రవీందర్, సహాయ కోశాధికారి శ్రీధర్, ప్రచార కార్యదర్శి అర్జున్, కార్యవర్గ సభ్యులు చారి, చారు గుండ్ల నరసింహమూర్తి, ఐలూరి నర్సిరెడ్డి, మోహన్, క్రిస్టఫర్, లిక్కి రామకృష్ణ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడమే సాంస్కృతి కళాశాల ధ్యేయం



పుట్టపర్తి ఫిబ్రవరి 28 ఆర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :-సాంస్కృతి కళాశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే పుట్టపర్తి సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ సైన్స్ దినోత్సవాన్ని విద్యార్థులు కళాశాల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీన్ టెక్, బయో ఇ న్నో వేషన్ అనే టీంతో కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించారు. బి.టెక్ విద్యార్థులు వివిధ అంశాలపై వినూత్నమైన వర్క్ మోడల్, ను ప్రదర్శించారు. ముఖ్యంగా సోలార్ పవర్, మెటీరియల్స్ ఆధారంగా రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంపొందించడమే కాకుండా, నిర్మాణంలో సైన్స్ అండ్ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. కళాశాల యాజమాన్యం అధ్యాపకులు విద్యార్థుల సృజనాత్మకతను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఆకాంక్షించారు.

# రాయలసీమ అభివృద్ధికి ఎత్తిపోతుల ప్రాజెక్ట్ లే ప్రాణం...

కడప మీటింగ్‌లో ఉమామహేశ్వర నాయుడు...



కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ మార్చ్ 1రాయలసీమ అభివృద్ధికి ఎత్తిపోతుల ప్రాజెక్టే లే ప్రాణం అని కృష్ణ జలాలు వస్తేనే రాయలసీమ అభివృద్ధి చెందుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తం చేశారు.వైఎస్ఆర్ కడప జిల్లాలో జరిగిన రాయలసీమ ఎత్తిపోతుల కోసం భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాయలసీమ ప్రాంతానికి సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కావాలంటే రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.కడప, అనంతపురం, కర్నూలు, చిత్తూరు,నెల్లూరు ఉమ్మడి జిల్లాలు అభివృద్ధి చెందాలనీ ఆనాడు స్వర్గీయ మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులన్నిటి పూర్తి చేసి ప్యాక్షన్కు స్వస్తి పలికారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. కానీ ఇప్పటి కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజలకు మంచి చేస్తే వాళ్ళు మన మాట వినరు అనే ఉద్దేశంతో రాయలసీమకు నీళు ఇవ్వకుండా తెలంగాణ ప్రాంతానికి మేలు చేసే విధంగా నిర్ణయాలు తీసుకొని రాయలసీమ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై మాట్లాడారు.

# నాటు సారా స్థావరాలపై పోలీసుల దాడులు...



నార్పల, మార్చి 1 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) నార్పల మండలంలో గ్రామాలలో నాటు సారా స్థావరాలపై ఆదివారం నార్పల పోలీసులు దాడులు నిర్వహించారు. గూగూడు, జంగంరెడ్డిపల్లె గ్రామాల మధ్యలో వ్యాపారులు నాటు సారా కాయడానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. ఆ విశ్వసనీయ సమాచారంతో పోలీసులు మెరుపు దాడి చేసి భారీ ఎత్తున బెల్లం ఊట ధ్వంసం చేసారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని నార్పల ఎస్ ఐ సాగర్ తెలిపారు... 2. నాటు సారా ఊట ధ్వసం చేసిన పోలీసులు

RNI. APTEL/2018/76797 * RNI. APTEL/2019/15838 www.rtiexpressnews.com

## తాటిపర్తి గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం



కాకినాడ జిల్లా పిఠాపురం మార్చి 1 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )పిఠాపురం నియోజకవర్గం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి& శాసన సభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తన వంతు సహాయ సహకారాలు ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందజేస్తానని పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ పిల్లా శ్రీధర్ తెలియజేశారు. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో జనసేన పార్టీ నాయకుడు గొల్లపల్లి వీరబాబు ఆధ్వర్యంలో విష్ణు హాస్పిటల్స్ అధినేత జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ పిల్లా శ్రీధర్ నేతృత్వంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పిల్లా శ్రీధర్ మాట్లాడుతూ ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా వైద్యం అందించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామని,తాటిపర్తి గ్రామం నుండే కాకుండా చుట్టుపక్క గ్రామాల నుండి వేలాదిగా ప్రజలు తరలివచ్చి వైద్య శిబిరంలో పాల్గొన్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా గొల్లపల్లి వీరబాబు చేతుల మీదుగా డాక్టర్ పిల్లా శ్రీధర్ కు,డాక్టర్ సురేష్ కుమార్ కు,డాక్టర్ సలాది మంజుషకు,డాక్టర్ ప్రవీణ్ కుమార్ కు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్, సామినీడి అప్పారావు,కోనరాధాకృష్ణ,గారపాటి ప్రసాద్, గారపాటి చంటి బాబు,సామినీడి అర్జునలోవరాజు, పిల్లా శివశంకర్, జవ్వాది జోగేశ్వరరావు,జ్యోతుల సతీష్, జవ్వాది ప్రసాద్, కర్రెడ్ల తాతీలు,కుంపట్ల చెల్లారావు, వేగిశెట్టి సూర్య నిఖిల్,వీరంరెడ్డి అమర్,బి.ఎన్.రాజు,బిసి నాయకులు నక్క బద్రి,శివ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్ జన్మదిన సందర్భంగా పలు పూజ కార్యక్రమాలు



కాకినాడ జిల్లా పిఠాపురం మార్చి 1 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )పిఠాపురం నియోజకవర్గం కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్ జన్మదిన సందర్భంగా వాకతిప్ప గ్రామంలో సీతారాముల ఆలయం వద్ద పూజ అర్చన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ రావు చిన్నారావు,కొత్తపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనాల సుదర్శన్, సర్పంచులు పాలాని దొరబాబు, కర్రీ చిన్నారావు రాయుడు,విష్ణు కర్రి వెంకట రమణ,గోపి,హరిబాబు, పెంకె రాంబాబు,మేకానాని, జిగటాల లక్ష్మి కాంతం,పందిరి కుమారస్వామి,బైరెత్తి వీరబాబు,రాపర్తి శ్రీను,గుండారపు అప్పాజీ,ఆనాల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సేవకు కూటమి ప్రభుత్వం అంకితం



కుప్పం,/ మార్చి 01 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, కుప్పం పట్టణం కొత్తపేట 11వ క్లస్టర్ పరిధిలోని 15 వ వార్డులో ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ హాజరై లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ , చిత్తూరు జిల్లా అధ్యక్షులు షణ్ముగం మాట్లాడుతూ... ఎన్టీఆర్ భరోసా పింఛన్ వృద్ధులు, విధవలు, వికలాంగులు వంటి అర్హులైన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదానికి నిదర్శనమని పేర్కొంటూ కుప్పంలో పుడితే పేదరికం ఉండదని వారు తెలిపారు. అలాగే వికలాంగులకు కొత్త పెన్షన్లు ఇస్తూ చివరి నెల ఈ నెలది కలిపి 12000 గా ఈరోజు పింఛన్ ను అందించడం జరిగింది. అలాగే ప్రభుత్వం ప్రజల సమస్యలను గుర్తించి ఎల్లప్పుడూ ప్రజల పక్కనే నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, యూనిట్ ఇంచార్జ్ అప్పు (ముఖేష్) స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన



కుప్పం,/ మార్చి 01 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డీకే పల్లెలో కేఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వంకు ప్రజలు అండగా ఉండే ఆశీర్వదించాలని బూత్ ఇంచార్జీ ఉమ శంకర్ పేర్కొన్నారు. కుటుంబ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయని ఆరా తీశారు. కార్యక్రమంలో కో బూత్ ఇంచార్జ్ మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ల పరుగు పోటీలను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యేవర్మ



కాకినాడ జిల్లా పిఠాపురం మార్చి 1 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్)పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం, చేబ్రోలు మల్లవరం రోడ్‌లోని శ్రీ పెద్దింటమ్మతల్లి ఆలయం వద్ద నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే వర్మ. రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలను నేను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందనీ, మన గ్రామీణ సంస్కృతి, సంప్రదాయ క్రీడలను కాపాడుతూ ముందుకు తీసుకెళ్లే ఇలాంటి కార్యక్రమాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయనీ, ఈ పోటీల నిర్వహణలో శ్రమించిన నిర్వాహకులకు, పాల్గొన్న రైతు సోదరులకు, క్రీడాకారులకు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ, శ్రీ పెద్దింటమ్మతల్లి దీవెనలతో ఈ పోటీలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తున్నాను. గ్రామీణ క్రీడలకు నా పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందనీ తెలుపుతూ సీనియర్స్ మరియు జూనియర్స్ విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. సీనియర్స్ విజేతలకు బహుమతులు మొదట బహుమతి కోరా శృతి చౌదరి (గుమ్మిలేరు), రెండవ బహుమతి వేగుళ్ళ తేజబాబు (మండపేట), మూడవ బహుమతి మట్టా నవనీత్, మణికంట (కొవ్వాడ) మరియు జూనియర్స్ బహుమతులు మొదటి బహుమతి కోరా వీర వెంకట సత్యవేణి (గుమ్మిలేరు), రెండవ బహుమతి ఎనుగంటి సూర్య వెంకట రామారావు (వెల్దుర్తి), మూడవ బహుమతి బావిరిసెట్టి మణి (వన్నెపూడి), నాలుగోవ బహుమతి పాలచర్ల శశిధర్ (సామర్లకోట), ఐదవ బహుమతి మలిరెడ్డి రూపాదేవి (జీ.మేడపాడు) సీనియర్స్ మరియు జూనియర్స్ విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవకాయల దేవేంద్రుడు, రావు రవిబాబు(దొర), మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు మడికి ప్రసాద్, ఏఎంసి డైరెక్టర్ కోల్లు బాబురావు, మరియు మల్లిపూడి వీరబాబు చేబ్రోలు గ్రామ కమిటి ప్రెసిడెంట్ నేమాల బాబీ, దుళ్ళ లచ్చబాబు, ఓరుగంటి వీరబాబు, మనిబాబు మరియు తదితర నాయకులు , కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో "ఇందిరమ్మ" ఇళ్ల మంజూరుపై మబ్బుల నీడ నిరుపేదలకు దక్కని ఆశ్రయం?

### అధికారులు మామూలుల మాయాజాలంలో మునిగిపోయారన్న గ్రామాల గుసగుసలు

ఆసిఫాబాద్ జిల్లా మార్చ్ 01 ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతిని దుర్గం శరత్ చంద్ర :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో "ఇందిరమ్మ ఇళ్లు" మంజూరుల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం అమలులో అవినీతి వాసన వెదజల్లుతోందన్న ఆరోపణలు గ్రామాల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి. జిల్లాలోని పలుమండలాల్లో నిరుపేదలు గుడిసెల్లో, తడకల కప్పులతో జీవిస్తుండగా, ఇప్పటికే పక్కా ఇండ్లు, రేకుల షెడ్లు ఉన్నవారికే ఇళ్లు మంజూరు చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో వినిపిస్తున్న గుసగుసల ప్రకారం, కొంతమంది అధికారులు "మామూలు" పేరుతో లావాదేవీలు జరిపి అర్హుల జాబితాలను మార్చారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కార్యదర్శులు, ఎంపీడీవోలు, ఏఈలు తదితర అధికారుల ప్రమేయంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "ఇందిరమ్మ ఇళ్లు" పేదల ఆశగా మారాల్సిందిగా ఉండగా, కొందరి దోపిడీ ధోరణికి బలైపోయిందన్న భావన ప్రజల్లో వ్యాపిస్తోంది.

### పేదల కన్నీళ్లు అధికారుల నిర్లక్ష్యం

కొన్ని మండలాల్లో గ్రామస్తులు చెబుతున్న వివరాల ప్రకారం, నిజంగా ఇల్లు లేని కుటుంబాలు దరఖాస్తులు చేసుకున్నా, వారిని పక్కనపెట్టి ఇప్పటికే స్థిర నివాసం ఉన్నవారికే మంజూరు పత్రాలు జారీ అయ్యాయని ఆరోపిస్తున్నారు. తడకలు వేసుకుని గుడిసెల్లో నివసించే కుటుంబాలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అలసిపోయాయని బాధితులు చెబుతున్నారు. "అర్హత ఉన్నా మాకు




ఇల్లు రాలేదుడ డబ్బు ఉన్నవారికి మాత్రమే లభించింది" అని కొన్ని గ్రామాల్లో బాధితులు వాపోతున్నారు.

### మామూలుల మాయాజాలం

గ్రామస్థుల వాదనల ప్రకారం, కొంతమంది మధ్యవర్తులు రంగంలోకి దిగి "ఇల్లు మంజూరు కావాలంటే మామూలు తప్పనిసరి" అని చెప్పి డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే, పేదల ఆశ్రయంపై దాడి చేసినట్లేనని సామాజిక వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సంక్షేమ పథకాలపై ప్రజల విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

### అధికార యంత్రాంగం స్పందించాలా

జిల్లాలో పెరుగుతున్న ఆరోపణల నేపథ్యంలో పారదర్శక దర్యాప్తు అవసరమని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అర్హుల జాబితాలను ప్రజా డొమైన్‌లో ఉంచి, గ్రామ సభల ద్వారా ధృవీకరించాలని సూచిస్తున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా స్థాయి విచారణ కమిటీ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది.

### ప్రజల ప్రశ్నలు సమాధానం ఎవరిది

పేదల కోసం ప్రారంభించిన పథకం, పేదలకే అందకపోతే దాని ప్రయోజనం ఏమిటి? అవినీతి ఆరోపణలు వాస్తవమైతే బాధ్యులపై చర్యలు ఎప్పుడు? నిరుపేదల గుడిసెలు ఎప్పుడు పక్కా ఇండ్లుగా మారుతాయి ఆసిఫాబాద్ జిల్లాలో వినిపిస్తున్న ఈ ప్రశ్నలకు సమాధానం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. పారదర్శకత, బాధ్యత, నిజాయితీతో వ్యవహరిస్తేనే "ఇందిరమ్మ ఇళు ్లు" పథకం నిజమైన అర్థంలో పేదల ఆశ్రయంగా నిలుస్తుందనే అభిప్రాయం సామాజిక వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## మాజీ మంత్రి అంబటిని కలిసిన 47 మండలాల కాపు సంఘం నాయకులు..

### అంబటి రాంబాబు పై జరిగిన దాడిని ఖండించిన ఎంపిపి సుంకర వెంకటరెడ్డి..



పోలవరం మార్చి 1 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మాజీ మంత్రి అంబటి రాంబాబును గుంటూరు జిల్లా లోరాష్ట్రంలోని 47 మండలాల కాపు సంఘ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అంబటి రాంబాబు మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ చిన్నమిల్లి వెంకటరాయుడు అద్వర్యం



లో 47 మండలాల కాపు సంఘ నాయకులతో కలిసి పరామర్శించడం జరిగిందనిఏలూరు జిల్లా ఎంపిపి చాంబర్ అద్యక్షులు, పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి తెలిపారు. కాపు నేత ,మాజీ మంత్రిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని , మంత్రి స్థాయి నాయకుడికి రాష్ట్రంలో రక్షణ లేదని, దాడి చేసిన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ఎంపిపి సుంకర వెంకటరెడ్డి కోరారు. చిన్నమిల్లి వెంకటరాయుడు ,ఎంపిపి సుంకర వెంకటరెడ్డి తోమాజీ జెడ్పిటిసి కరిబండి నాగేశ్వరరావు , పోలవరం వైఎస్ఆర్సిపి నాయకులు సిద్ధన వెంకటరత్నం, యువ నాయకుడు సుంకర కొండబాబు, సుంకర రామ్ కి,47 మండలాల కాపు సంఘ నాయకులు వున్నారు.

## ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు



కుప్పం,/ మార్చి 01 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి 1 అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని కుప్పం నియోజకవర్గ కో ఇన్చార్జ్ వెంకటేష్ మాదిగ, మండల అధ్యక్షులు ఎ కె రాజేష్ మాదిగ ఆధ్వర్యంలో కుప్పం నడిబొడ్డున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమరులైన వీరులకు ఘనంగా నివాళులు అర్పించినరు. ఎస్సీ వర్గీకరణ హక్కు కోసం అహర్నిశలు పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ పాలుగొని మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జరిగిన ప్రతి ఉద్యమం వెనుక అమరుల రక్తసాక్ష్యం ఉందని, వారి త్యాగాలను ఎప్పటికీ మరవలేమని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధనమే వారికి నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం మరింత ఉధృతం చేస్తామని, రాజ్యాధికార సాధన వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రామకుప్పం మండల ఇంచార్జ్ గోవిందప్ప మాదిగ, రామకుప్పం మండల అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు జయప్ప మాదిగ, మాదిగ యువసేన అధ్యక్షులు పాలని మాదిగ, శంకర్ మాదిగ, సురేష్ మాదిగ పాల్గొని అమరవీరుల ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## అర్హులకు పింఛన్ అందేనా ?. పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న వితంతువులు, వృద్ధులు, వికలాంగులు...

వైయస్సార్ పి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్.

వైయస్సార్పి తుగ్గలి మండల అధ్యక్షుడు అట్ల గోపాల్ రెడ్డి...



తుగ్గలి మార్చి 01 ,( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్:) కర్నూల్ జిల్లా వ్యాప్తంగా, మరియు తుగ్గలి మండల పరిధిలో ప్రభుత్వ పింఛన్ వ్యవస్థపై తీవ్రమైన అసంతృప్తి నెలకొంది. అర్హతలేని వారికి పింఛన్లు మంజూరు కావడంతో, నిజమైన అర్హులైన వేలాది మంది గత రెండు సంవత్సరాలుగా పింఛన్ కోసం ఎదురుచూస్తూ నిరాశలో మునిగిపోతున్నారు. జిట్టా నగేష్ యాదవ్, అట్ల గోపాల్ రెడ్డి,పేర్కొన్నారు వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు వంటి పేదవర్గాలకు జీవనాధారంగా ఉండాల్సిన పింఛన్లు, నేడు వారికి అందని ద్రాక్షగా మారాయి. అవసరమైన అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, కొత్తగా పింఛన్ మంజూరు ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటివరకు ప్రారంభించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. గ్రామాల నుంచి పట్టణాల వరకు అనేక మంది అభాగ్యులు అధికార కార్యాలయాల చుట్టూ తిరుగుతూ, దరఖాస్తులు చేసుకుంటూ, ఆశతో ఎదురు చూస్తూనే ఉన్నారు."పింఛన్ వస్తే మందులు కొనుక్కుంటాండ లేదంటే జీవితం భారంగా మారుతోంది" అని పలువురు వృద్ధులు కన్నీళ్లతో తమ గోడును వెల్లబుచ్చుతున్నారు. అనర్హులకు పింఛన్లు అందుతున్నాయనే ఆరోపణలు ఇప్పటికే పలుమార్లు వెలుగులోకి వచ్చినా, వాటిపై సమగ్ర విచారణ జరగకపోవడం, అర్హుల జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తోంది. దీని వల్ల చాలామంది నిరాశ్రయులుగా మారి, ఆర్థికంగా పూర్తిస్థాయిలో కుంగిపోయే పరిస్థితి నెలకొంది. అనర్హులను గుర్తించి తొలగించడం, అర్హులకు న్యాయం చేయడం, కొత్త పింఛన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని అర్హులు కోరుతున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలే గానీ, వారి ఆశలను చిదిమేయకూడదని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. ఇకనైనా పాలకులు స్పందించి, అర్హుల అందేలా చూడాలన్నారు . కొత్త పెన్షన్ మంజూరు చేయమంటే ప్రభుత్వం భర్త పెన్షన్ వస్తా ఉంటే చనిపోతే ఆ పెన్షన్ భార్యకు వస్తుంది కానీ. భర్తకు పెన్షన్ లేని వితంతువులు అర్హులకు పింఛన్ రావట్లేని ఆవేదన వ్యక్తం చేస్తానన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

## దివ్యాంగులకు బస్సు ఫ్రీ.. ఆర్ తిరుపాల్ నాయుడు.

వెంకట్రామ చౌదరి...



తుగ్గలి మార్చి 1. ( ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ) కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు తీపి కబురు చెప్పిందని తెదేపా మండల అధ్యక్షుడు ఆర్ తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు వెంకటరామ చౌదరి అన్నారు. వారు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం ఇంద్రధనస్సు పథకం కింద ఇవ్వాలి నుంచి ఉచిత బస్సు ప్రయాణాసౌకర్యాన్ని ప్రారంభించిందని, వారు తెలిపారు. ఇప్పటికే శ్రీ శక్తి తరహాలో 40% తక్కువ కంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారు పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ సహా ఐదు రకాల ఆర్టీసీ బస్సులో ఫ్రీగా ప్రయాణించి వచ్చు అని వారు తెలిపారు. సదరం సర్టిఫికెట్ లేదా స్మార్ట్ కార్డు చూపించి జీరో టికెట్ పొందవచ్చు, ఇతర బస్సుల్లో పాత పద్ధతి 50% రాయితీ పొందచ్చని వారు తెలిపారు. వికలాంగుల కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు.

## ఘనంగా శ్రీ పెరవలి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

ఆలయ ఈవో రెబ్బ వీరయ్య.

ఆలయ చైర్మన్ పారా రవికుమార్.



మద్దికేర మార్చి 1. ( ఆర్.టి.ఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ) మద్దికేర మండలం పెరవలి గ్రామంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి, ఉదయం నుండే ఆలయంలో శ్రీవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి విశ్వక్సేన పూజ, కలశ స్థాపన, అంకురార్పణ, పెల్లి పందిరి,వంటి ముఖ్య కార్యక్రమాలతో వివిధ ముఖ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగం అంతా శోభామయంగా మారింది ఈ కార్యక్రమాన్ని తిలకించేకి వివిధ గ్రామాల నుండి ప్రజలు భక్తులు స్వామివారిని తిలకించి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు తదితరులు వచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శ్రీ రంగనాథ ఆచార్యులు, పాలక మండల సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెల్ని పిండేసే ఘటన: కళ్యాణదుర్గం గూబనపల్లి వద్ద దారుణం!



కళ్యాణదుర్గం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ మార్చ్ 1:ప్రయాణం ఎప్పుడూ సంతోషంగానే మొదలవుతుంది.. కానీ ఆ ప్రయాణం మృత్యువు ఒడిలోకి చేరుతుందని ఎవరూ ఊహించలేరు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం గూబనపల్లి వద్ద కాలయముడు ఆర్టీసీ బస్సు రూపంలో విరుచుకుపడ్డాడు. అతివేగంగా వెళ్తున్న కారు, ఆర్టీసీ బస్సు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ఆ ధాటికి కారు తుక్కుతుక్కైపోయింది. కారులో ఉన్న ముగ్గురు కర్ణాటక వాసులు.. ఊపిరి తీసుకోవడానికి కూడా సమయం లేకుండా అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. సంతోషంగా గమ్యస్థానానికి చేరుకోవాల్సిన ప్రాణాలు. సగం దారిలోనే గాలిలో కలిసిపోయాయి. బెంగళూరు జేపీ నగర్‌కు చెందిన హనుమంత సి అనే వ్యక్తికి చెందిన ఈ కారులో. ఆ ముగ్గురు ఏ కలలతో బయలుదేరారో కానీ, ఇప్పుడు ఆ కుటుంబాల్లో తీరని చీకటి మిగిలింది. ఇద్దరు పురుషులు, ఒక మహిళ.. వీరంతా కర్ణాటక నుంచి వచ్చి ఈ నేల మీద నిర్జీవంగా పడి ఉండటం చూసి స్థానికుల గుండెలు తరుక్కుపోతున్నాయి. ప్రమాద స్థలానికి భారీగా చేరుకున్న ప్రజలు, నుజ్జునుజ్జయిన కారును, ప్రాణాలు లేని ఆ దేహాలను చూసి కన్నీరు మున్నీరవుతున్నారు.

# గూగూడు శ్రీ కుల్లాయస్వామి దేవాలయంలో వేలం పాటలు....



నార్పల, మార్చి 1 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)నార్పల మండలం గూగూడులో వెలిసిన శ్రీ కుల్లాయస్వామి దేవాలయంలో వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈఓ సాకేతపురం శోభా తెలిపారు. మార్చి 4వ తేది బుధవారం ఆలయంలో సంవత్సరం పాటు చక్కెర, టెంకాయలు అమ్ముకొను హక్కు, సప్లయర్స్ నిర్వహించుకునే హక్కును బహిరంగ వేలం నిరహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వాహనాధికారి సాకేతపురం శోభా తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాలయానికి బకాయిలున్నవారు అనర్హులన్నారు. 50 వేల రూపాయల నగదు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు...1.. గూగూడు ఆలయ కార్య నిర్వహణ అధికారి శోభ

# రక్తదానం చేయండి ప్రాణదాతలుగా మారండి



నార్పల: మార్చి 1(ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు తెలిపారు. నార్పల లో మార్చి 4న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రక్తదానం ఇవ్వండి ప్రాణదాతలుగా మారాలని ప్రజలను ఆయన కోరారు. మీరిచ్చే రక్తం వేరొకరి జీవితాన్ని నిలబెడుతుందన్నారు. ఒకరి దానం మరొకరికి ప్రాణం పోస్తుందన్నారు. మీ ప్రేమ సహకారం నాకు ఎప్పుడు బలం మంచి కార్యక్రమంలో మీరందరూ భాగస్వాములవుతారని ఆశిస్తున్నాను మీ ఆలం వెంకట నరసా నాయుడు

# పెన్షన్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం అర్హులు ఆశలతో ఎదురుచూపులు

### వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సాకే రామాంజనేయులు




నార్పల : మార్చి 1 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)పెన్షన్లకు అర్హులై ఉన్నప్పటికీ, గత రెండేళ్ల కూటమి పాలనలో ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నప్పటికీ, నమోదు ప్రక్రియ ముందుకు సాగకపోవడం ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తిస్తోందని వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సాకే రామాంజనేయులు కూటమి నేతలను ప్రశ్నించారు.గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు, పెన్షన్ సమస్యపై స్పష్టత లేకపోవడంతో ప్రజలకు స్పష్టత ఇవ్వకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. అర్హుల ఆశలు నిరాశలుగా మారుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పష్టత కల్పించాలన్నారు. ఎన్నికల ముందు “సూపర్ సిక్స్” పథకాల పేరుతో ఇంటింటికి తిరిగి హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు ఆ వాగ్దానాల అమలులో విఫలమైందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో పెన్షన్ దారుల సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు. అర్హులైన వారికి న్యాయం జరగకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి ప్రజలు చెబుతారన్నారు. 2029లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తారన్నారు. పెన్షన్ సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించి, అర్హులైన వారందరికీ నమోదు ప్రక్రియను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పచ్చి గడ్డి వేస్తే భగ్గుమన్న విభేదాలు ఒక్కలిగా కుంచిటిగా మరో ఆరుగురు డైరెక్టర్లుగా ఎంపిక



అమరాపురం ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ మార్చి 1 మండల పరిధిలో ఉన్న హేమవతి గ్రామంలో వెలసిన శ్రీ హేంజెరు సిద్దేశ్వర స్వామి ప్రాంగణంలో కుంచిట్టిగ వక్కలిగా కుల సోదరులు శనివారం అమరాపురం మండల కేంద్రంలో ఉన్న సాయి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో వక్కలిగా డైరెక్టర్ల సమావేశం జరిగిన విషయం విధితమే. అందులో అంత తెదేపా నాయకులకు డైరెక్టర్ల కేటాయించడంతో ఆదివారం రోజు హేమావతి సిద్దేశ్వర స్వామి ప్రాంగణంలో వక్కలిగా కుల బాంధవులు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఇక్కడ కూడా ఆరు మంది సభ్యులను డైరెక్టర్లుగా ఎంపిక చెయ్యడం గమర్హనీయం. కుల సంఘాలలో రాజకీయం జోక్యం చేసుకోవడం వలన ఇలాంటి సంఘటన ఎదుర్కోవడం సర్వ సాధారణమే. కానీ ఇప్పటికైనా కుల పెద్దలు జోక్యం చేసుకొని పాత విధానాన్నే కొనసాగించాలని వీరి వాదన. శనివారం సాయి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో చేసినటువంటి డైరెక్టర్లలో ఎక్కువ శాతం తెదేపా నాయకుల ఉండడంతో దీనితోపాటు ఉలుకు పలుకు లేని బీజేపీని కూడా డైరెక్టర్గా ఈ ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసం అని వారి ఆవేదన. ఈ మడకశిర నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఉనికి మాత్రం తగ్గలేదు అనేదానికి 2024 సార్వత్రిక ఎన్నికలే ఒక ఉదాహరణమని వారు పేర్కొంటున్నారు. శనివారం జరిగినటువంటి సమావేశంలో డైరెక్టర్లు వారే అయితే ఆదివారం జరిగినటువంటి సమావేశంలో డైరెక్టర్లుగా వేరే ఉంటారు అని వారు తెలియజేశారు. లేనియెడల అమరాపురం మండలంలో కుంచిట్టిగా సభ్యత్వ నమోదు దాదాపు పూర్తి అయింది. దాన్నిబట్టి ఓటింగ్ ద్వారా డైరెక్టర్లను ఎన్నుకోవాలని వారు తెలియజేశారు. ప్రస్తుతం నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి డైరెక్టర్ వివరాలు ఇలా ఉన్నాయి. అది కూడా ప్రస్తుత స్టీరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఈ 6 మంది సభ్యులు వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పార్లపల్లి రంగారెడ్డి, నిద్ర గట్ట శ్రీనివాస్, పులి కుంట దానే గౌడ్, హేమావతి మంజునాథ్ రెడ్డి, అగ్రహారం నాగరాజు, తమాడెపల్లి అనిల్ కుమార్, డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటికైనా కుల బాంధవులు ఏ పార్టీ జోక్యం లేకుండా సామరస్యంగా ఎన్నుకున్నామని వారు తెలియజేశారు. శనివారం అమరాపురం, ఆదివారం హేమావతి రెండు చోట్ల డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఇదే మొదటి చారి కావడం విశేషం. గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి ఇలా ఎన్నుకోవడం కుల సంఘాల్లో విభేదాలు తలెత్తే సంకేతాలు ఎక్కువగా ఉంటాయని అక్కడక్కడ బహిరంగంగా కుల బాంధవులే చర్చించుకుంటున్నారు. దానికి చోటు లేకుండా సామరస్యంగా డైరెక్టర్లు ఎంపిక చేసుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి నారాయణప్ప ఉగ్రప్ప గురుమూర్తి గగన గోవిందప్ప రామలింగప్ప కుల బాంధవులు భారీగా పాల్గొన్నారు...



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..



దేవరకద్ర మార్చ్ 1 ఎక్స్ప్రెస్ న్యూస్:దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలో యువకుడు గడ్డమీది నరేష్ గ మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ నరేష్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసి దహన సంస్కారాల నిమిత్తం తనవంతుగా 20,000/- రూపాయలు ఆదివారం ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో రాందాస్ శ్రీకాంత్ యాదవ్ జెట్టి నరసింహ రెడ్డి , కుర్వ శ్రీను, సిరాజ్, రఘు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

### మనిషి జీవితాన్ని ఆర్థిక స్థితిని మార్చే శక్తివంతమైన ఆయుధం చదువు.... ప్రిన్సిపాల్




ఆత్మకూరు మండల ప్రతినిధి/మార్చ్ 01(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం (ఫేర్వెల్ పార్టీ) పాఠశాలలోనీ 9వ తరగతి విద్యార్థులు నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు తమ సీనియర్లకు (10వ తరగతి)ఈ వీడ్కోలు వేడుకను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్వైజర్ టి.జే విశ్వేశ్వర్ మరియు ప్రిన్సిపాల్ గంగాధర్ మరియు లతా మేడం, విపి అభిలాష మరియు ఉపాధ్యాయులు శాంత, రాదామని, సంధ్య, చైతన్య, రుచి, తెలుగు తిరుమలేష్, నసీమ్ బేగ్, సతీష్, సుభాశీష్, వెంకటేష్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు తదితర ఉపాధ్యాయులు మరియు 9వ.తరగతి, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు తమ పాఠశాల జీవితంలోని మధుర అనుభవాలను, స్నేహితులతో గడిపిన క్షణాలను పంచుకున్నారు మరియు విద్యార్థులచే నృత్యాలు, పాటలు మరియు చిన్నపాటి నాటికల ప్రదర్శన చేసి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పదవ తరగతి అనేది జీవితంలో తొలి మెట్టు అని, క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని గతంలో ఈ పాఠశాలలో పదవ తరగతిలో జిల్లా 577 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకు సాధించడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం కూడా 10వ తరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షలలో (ఎస్ ఎస్ సి) ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను కోరారు. జ్ఞానాన్ని వివేకాన్ని క్రమశిక్షణను పెంచి ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తుంది చదువు అని తెలియచేశారు.ఈ సందర్భంగా వివిధ పోటీలలో లేదా చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు లేదా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులకు విద్యార్థులకు గుర్తుండిపోయేలా చిన్నపాటి జ్ఞాపికలను ఒకరికొకరు ఇచ్చుపుచ్చుకున్నారు.



# వివాహాలు చేయడం పూర్వజన్మ సుకృతం

### -అవోపా వివాహ పరిచయ వేదికకు అపూర్వస్పందన

### -జిల్లా అధ్యక్షులు పాపిశెట్టి మురళీకృష్ణ



దేవరకద్ర మార్చ్ 2ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ : జంటలను కలిపి వివాహం చేయడం పూర్వజన్మ సుకృతమని అవోపా జిల్లా అధ్యక్షులు పాపుశెట్టి మురళీకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి గార్డెన్లో అవోపా జిల్లా అధ్యక్షులు పాపిశెట్టి మురళీకృష్ణ ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివాహ పరిచయ వేదిక కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవోపా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని అందులో భాగంగా వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. పరిచయ వేదిక కార్యక్రమానికి మొత్తం 500 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 200 మంది వరకు అబ్బాయిలు వందమంది వరకు అమ్మాయిలు రావడం జరిగిందన్నారు. వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి జిల్లాలో అపూర్వ స్పందన లభించిందని అన్నారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగులకు అవోపా ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. వివాహ పరిచయ వేదిక కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గుండా వెంకటేష్ మిర్యాల వేణుగోపాల్ గుప్తా భాస్కర్ నర్సింలు ప్రమోద్ సూర్యనారాయణ సత్యవతి వినోద్ మురళీకృష్ణ శ్రీకాంత్ దోమ శ్రీను కోదండరాం కన్నయ్య హరికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం..



దేవరకద్ర మార్చ్ 1 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్: మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం సివి రామన్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ తామస్ మాట్లాడుతూ ఇష్టపడి కష్టంతో కాకుండా చదువుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు చక్కగా చదువుకొని పదవ తరగతి పరీక్షలు మంచిగా రాసి ఉన్నదా స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక పోటీలు పలువుని ఎంతోకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాని సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమంపై అవగాహన కల్పించిన బెజ్జూర్ ఎస్సై సర్తాజ్ పాష...

### బిముఖ్య అతిథులుగా హాజరైన కుకుడా సర్పంచ్ తొర్రెం చిరంజీవి.

### -కుకుడ గ్రామ క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేసిన బెజ్జూర్ ఎస్సై, మరియు కుకుడ సర్పంచ్.




ఆదిలాబాద్; మార్చి 01 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్.:కొమురంభీం (ఆసిఫాబాద్) జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో గల బెజ్జూరు మండలం కుకుడ గ్రామ పంచాయతీలో నేడు బెజ్జూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ సర్తాజ్ పాష కుకుడ గ్రామంలో వచ్చి, గ్రామ యువతకు రవాణా, రహదారులపై, వాహనాలపై ,అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్క వాహనదారులకు తప్పనిసరి హెల్మెట్ మరియు లైసెన్స్, ఇన్సూరెన్స్ తో పాటు, వాహనాలకు అన్ని ఆధారాలు ఉండి ద్విచక్ర వాహనాలు గాని, ఇతరత్రా వాహనాలు గాని, నడపాలని లేకపోతే, మీ ఆరోగ్యాలకి హానికరమని కుకూడా గ్రామ యువతకు తెలియజేశారు. అంతేకాకుండా అలాంటి పత్రాలు లేకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని బెజ్జూర్ ఎస్సై సర్తాజ్ వాషా తెలిపారు. అదేవిధంగా గ్రామ యువత చెడిపోకుండా క్రీడలపై ఆసక్తి చూపాలని, కుకుడా గ్రామ యువతకు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా కుకుడ గ్రామ సర్పంచ్ తొర్రెం చిరంజీవి, కోట్రంగి దీక్షిత్, మెరుగు సాయి, సందీప్, కాటం భాస్కర్, లతో పాటు వార్డు మెంబర్స్, మరియు వాలీబాల్ యువత లతోపాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.




# ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడుగా చెల్పూరి విష్ణమాచారి ఏకగ్రీవ ఎన్నిక ....



చిగురు మామిడి మార్చి 1( ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ) చిగురుమామిడి మండలము ఇందుర్తి గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునీగా ఏకగ్రీవంగా చెల్పూరి విష్ణమాచారి ఎన్నికయ్యారు ఆయన మాట్లాడుతూ రైతులకు ట్రాక్టర్ యజమానులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్ ఉప సర్పంచ్ అనిల్ లక్ష్మీ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ సీనియర్ జర్నలిస్టు రెడ్డి సంఘం అధ్యక్షుడు గాదె రఘు నాథ్ రెడ్డి రైతు సంఘం అధ్యక్షుడు కాంతల శ్రీనివాస్ రెడ్డి వార్డు సభ్యులు నడిగొట్టు కిరణ్ అనిల్ సురేశ్ ఎలయ్య తదితరులుఅధ్యక్షుడు కి శాలువా కప్పి సన్మానం చేశారు ఈకార్యక్రము లోట్రాక్టర్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా అప్పల ముత్యంప్రధాన కార్యదర్శి పోతారవేణి కుమార్, ఉపాధ్యక్షులు అందె సారయ్య, సలహా దారులుగా కాంతలశ్రీనివాస్రెడ్డి ,డైరెక్టర్లుగా కూన రాజుబురికి సంతోష్ అప్పల సంపత్ చింతపుల కిరణ్ ముక్కెర అనిల్ పోతారవేణి శ్రీనివాస్ కూన రామస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యజమానులు మంద శ్రీనివాస్, పోచయ్య,అందె తిరుపతి,రాజు,శ్రీశైలం,అనిల్, అజయ్,మురళి,శ్రీకాంత్ ,విష్ణు, అవినాష్, ట్రాక్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

### రాష్ట్ర సీనియర్ నాయకులు రంగినేని అభిలాష్ రావు

### బీజేపీ పార్టీ నుంచి 30 మంది నాయకులు గులాబీ గూటికి



చిన్నంబావి మార్చి01( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ )న్యూస్-:చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మరియు కొప్పునూర్ గ్రామంలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ పార్టీకి చెందిన కొప్పునూర్ గ్రామ నాయకులు ఉగ్ర నరసింహాతో పాటు 30 మంది బిజెపి పార్టీ కార్యకర్తలు, అలాగే వెల్లటూరు గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈ కార్యక్రమం కోల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకుడు అభిలాష్ రావు సమక్షంలో పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. బిజెపి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, అవకాశాలు లభిస్తాయని తెలిపారు. యువతకు పెద్దపీట వేసే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు రంగినేని అభిలాష్ రావు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహ మాట్లాడుతూ రాబోయే రోజులో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మంచి రోజులు వస్తాయని, కేసీఆర్ మరియు కేటీఆర్ టిఆర్ఎస్ పార్టీ విధి విధానాలకు లోబడి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తాలూకా నాయకులు మరియు మండల నాయకులు సమన్వయంతో వారి యొక్క ఆలోచన విధానాలను పరిగణంలోకి తీసుకొని కొల్లాపూర్ నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మరియు రంగినేని అభిలాషరావు ఆదేశాలకు అనుగుణంగా మండల నాయకుల పరిధిలో క్రమశిక్షణ తో బిఆర్ఎస్ పార్టీకి పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం చారకొండ బాబు నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు

### జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్జీవో




చిన్నంబావి మార్చి 01(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ )న్యూస్-:చిన్నంబావి మండల పరిధిలో విలేకరుల సమావేశంలో చారకొండ బాబు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్జీవో, మాట్లాడుతూ ఎస్సీ, ఏ, బి, సి, డి, వర్గీకరణ కోసం జరిగిన 30 ఏళ్ల పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చారకొండ బాబు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతు మాదిగల ఆత్మగౌరవ పోరాటం కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదు, అని కులం, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే దేశం నిజంగా సస్యశామలం అవుతుంది అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం మాదిగ సమాజం చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువ లేనివని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తి మహానీయుడు, దార్శకుడు, పోరాటయోధుడు, మడమ తిప్పని వ్యక్తి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ విజయం అని సందర్భంగా అన్నారు. మాదిగ ఉద్యమానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను ఈ సందర్భంగా ప్రత్యేకంగా హృదయపూర్వకంగా కొనియాడారు. మాదిగలలో చైతన్యం నింపి, వర్గీకరణ ద్వారా న్యాయం సాధించాలనే లక్ష్యంతో నిరంతరం పోరాడిన ఆయన జీవితం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమం మనకు ఆత్మవిశ్వాసాన్ని, హక్కుల కోసం ప్రశ్నించే ధైర్యాన్ని నేర్పింది అని ఈ సందర్భంగా అన్నారు. ఆయన చూపిన బాటలోనే మాదిగ సమాజం ముందుకు సాగాలి” అని చారకొండ బాబు ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ పోరాటం లో భాగంగా మాదిగ బిడ్డలు అమరులైన వారికి అమరవీరులు సంస్మరణ దినోత్సవ వారికి ఇవే నివాళులు అర్పించారు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కొప్పునూరు హాస్టల్ వార్డెన్ రవీందర్ రెడ్డి




చిన్నంబావి మార్చి01( ఆర్టీఐ ఎక్స్ ప్రెస్) న్యూస్-చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతి గృహ అధికారి రవీందర్ రెడ్డి ఎస్సీ,ఏ, బి, సి, డి, వర్గీకరణ కోసం జరిగిన 30 ఏళ్ల పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతు మాదిగల ఆత్మగౌరవ పోరాటం కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదు, అని కులం, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే దేశం నిజంగా సస్యశామలం అవుతుంది అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం మాదిగ సమాజం చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తి మహానీయుడు, దార్శకుడు, పోరాటయోధుడు, మడమ తిప్పని వ్యక్తి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ విజయం అని సందర్భంగా అన్నారు. మాదిగ ఉద్యమానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను ఈ సందర్భంగా ప్రత్యేకంగా స్మరించారు. మాదిగలలో చైతన్యం నింపి, వర్గీకరణ ద్వారా న్యాయం సాధించాలనే లక్ష్యంతో నిరంతరం పోరాడిన ఆయన జీవితం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. మందకృష్ణ మాదిగ ఉద్యమం మనకు ఆత్మవిశ్వాసాన్ని, హక్కుల కోసం ప్రశ్నించే ధైర్యాన్ని నేర్పింది అని ఈ సందర్భంగా అన్నారు. ఆయన చూపిన బాటలోనే మాదిగ సమాజం ముందుకు సాగాలి" అని రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తగరం ఉగ్ర నరసింహ, మాజీ ఉపసర్పంచ్ కురుమయ్య, తగరం ఆటో కుర్మయ్య, వడ్డేమాన్ రామకృష్ణ మాట్లాడుతూ సేవాభావానికి నిలువెత్తు నిదర్శనం కుల, మత భేదాలు లేకుండా అందరితో కలిసిపోయే మనస్తత్వంతో పనిచేస్తూ, విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా సేవలందిస్తున్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ రవీందర్ రెడ్డి కొప్పునూర్ లో పనిచేయడం తమకు గర్వకారణమని స్థానికులు తెలిపారు. మరో నాలుగు నెలల్లో ఆయన పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఒకవైపు బాధగా ఉన్నప్పటికీ, వార్డెన్ రవీందర్ రెడ్డి ఆశీస్సులు ఎప్పటికీ మాకు మార్గదర్శకంగా ఉంటాయి అని కొప్పునూర్ దళిత ప్రజానీకం ఆకాంక్షించారు.

# మంథని కృష్ణవేణి హై స్కూలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ



మంథని, మార్చి 01 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):కృష్ణవేణి హై స్కూల్లో శనివారం రాత్రి పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, మంథని పట్టణంలో పదో తరగతి ఫలితాల్లో కృష్ణవేణి హై స్కూల్ ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. పాఠశాల స్థాపించిన సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. లక్ష్య సాధనకు క్రమశిక్షణ ఎంతో అవసరమని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అరిసె శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు ఇప్పటినుంచే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి అనుగుణంగా కష్టపడి చదవాలని సూచించారు. యువత దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని, చెడు మార్గాల్లోకి వెళ్లవద్దని హితవు పలికారు. విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సుదర్శన్ రెడ్డి, జాఫర్ హుస్సేన్, నరేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది - భీమ్ భరత్



చేవెళ్ల నియోజకవర్గం మార్చ్ 1 ( ఆర్టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ) శంకర్ పల్లి : శంకర్ పల్లి మండల పరిధిలోని దోబీపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షానే ఉంటుందని, పేదల సంక్షేమం కోసమే పని చేస్తుందని తెలిపారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ పేదలకు దేవునిలా నిలబడ్డారని, ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సుశీల శంకర్, సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ అంతారం శ్రీనివాస్, వార్డు సభ్యులు కొన్నిటి శశికాంత్, ఎం.రామ్ రెడ్డి, బి.విట్టల్, రైమ్ పాషా, ఇసుఫ్, సేవాలాల్ అధ్యక్షులు నసీరోద్దీన్, పెంటా రెడ్డి, పలుగుట్ట నర్సింగ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ అజాజ్, కౌన్సిలర్ సమీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శివ యాదవ్, భరత్, వెంకటయ్య, కావలి గోపాల్, సాయి, రాజశేఖర్ రెడ్డి, వార్డు మెంబర్లు రఘపతి రెడ్డి, షేక్ రహీమ్, రాంరెడ్డి, సాయి, శంకర్, లక్ష్మారెడ్డి, నర్సింగ్, యూసఫ్, వెంకటరెడ్డి, గోపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఎమ్మార్పీఎస్ నాయకులు కేతపాగ శివకృష్ణ




చిన్నంబావి01 లిఆర్టిఐ ఎక్స్ (ప్రెస్) న్యూస్-:చిన్నంబావి మండల పరిధిలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా చిన్నంబావి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కేతపాగ శివకృష్ణ, మాట్లాడుతూ ఎస్సీ, ఏ, బి, సి, డి, వర్గీకరణ కోసం జరిగిన 30 ఏళ్ల పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కేతపాగ శివకృష్ణ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతు మాదిగల ఆత్మగౌరవ పోరాటం కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదు, అని కులం, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే దేశం నిజంగా సస్యశామలం అవుతుంది అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం మాదిగ సమాజం చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువ లేనివని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తి మహానీయుడు, దార్శకుడు, పోరాటయోధుడు, మడమ తిప్పని వ్యక్తి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ విజయం అని సందర్భంగా అన్నారు. మాదిగ ఉద్యమానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను ఈ సందర్భంగా ప్రత్యేకంగా హృదయపూర్వకంగా కొనియాడారు. మాదిగలలో చైతన్యం నింపి, వర్గీకరణ ద్వారా న్యాయం సాధించాలనే లక్ష్యంతో నిరంతరం పోరాడిన ఆయన జీవితం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమం మనకు ఆత్మవిశ్వాసాన్ని, హక్కుల కోసం ప్రశ్నించే ధైర్యాన్ని నేర్పింది అని ఈ సందర్భంగా అన్నారు. ఆయన చూపిన బాటలోనే మాదిగ సమాజం ముందుకు సాగాలి" అని చిన్నంబావి మండల ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కేతపాగ శివకృష్ణ ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ పోరాటం లో భాగంగా మాదిగ బిడ్డలు అమరులైన వారికి అమరవీరులు సంస్మరణ దినోత్సవ వారికి ఇవే నివాళులు అర్పించారు.

# బహిరంగ మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు
## డీజే సౌండ్స్, అనుమతి లేని డ్రోన్లపై కఠిన చర్యలు
## రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
### సిపి అంబర్ కిషోర్ ఝూ



రామగుండం, మార్చి 01 (ఆర్టీఐ ఎక్స్ప్రెస్ న్యూస్):సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, ప్రజల భద్రత దృష్ట్యా నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-03-2026 నుంచి 01-04-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కూడా పొడిగించినట్లు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులపై శబ్ద కాలుష్య ప్రభావం పడకుండా ఉండేందుకు భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధం విధించినట్లు పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని, అయితే కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మైక్ వినియోగానికి సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు కూడా 01-03-2026 నుంచి 01-04-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితి పెంచే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై బీఎన్ఎస్ సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్2016లోని సెక్షన్ 7(1), సెక్షన్ 22(1)(ఏ) నుంచి (ఎఫ్), సెక్షన్ 22(2)(ఏ), (బి), సెక్షన్ 22(3), సిటీ పోలీస్ యాక్ట్ 1348 నం. ఐఎక్స్ ఫసలీ, సెక్షన్ 30, పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం 01-03-2026 ఉదయం 6 గంటల నుంచి 01-04-2026 ఉదయం 6 గంటల వరకు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు. ఈ కాలంలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బంద్ల పేరుతో సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించేందుకు ప్రయత్నించినా, బెదిరింపులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# హైదరాబాద్ పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో ఆర్టీఐలపై 'ఇనుప తెర'

## రెండేళ్లుగా సమాచారం గోప్యం చట్టాన్ని ధిక్కరిస్తున్న అధికారుల మౌనండ ఆర్టీఐ కమిషన్ దిశగా దరఖాస్తుదారుల దండయాత్ర హెచ్చరిక




ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి మార్చ్ 01 ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :హైదరాబాద్ నగరంలో ప్రజాస్వామ్యానికి అద్దం పట్టాల్సిన కార్యాలయం ఇప్పుడు ప్రశ్నల బోనులో చిక్కుకుంది. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం ఆర్టీఐ దరఖాస్తుల విషయంలో ప్రదర్శిస్తున్న మౌనం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పలువురు పౌరులు దాఖలు చేసిన సమాచార హక్కు (ఆర్టీఐ) దరఖాస్తులు రెండేళ్లుగా పెండింగ్లో ఉండటం కలకలం రేపుతోంది.ప్రజలకు సమాచారం ఇవ్వడం చట్టబద్ధ బాధ్యత. కానీ ఇక్కడ మాత్రం చట్టం కాగితాలకే పరిమితమైందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దరఖాస్తుదారుల వాదన ప్రకారం, వారు కోరిన సమాచారం సాధారణ పరిపాలనా అంశాలకే సంబంధించినదని, ఎలాంటి రహస్య అంశాలు కాదని చెబుతున్నారు. అయినప్పటికీ సంబంధిత విభాగం స్పందించకపోవడం వెనుక ఉద్దేశపూర్వక ఆలస్యం ఉందా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ఆర్టీఐ చట్టం ప్రకారం 30 రోజుల్లోగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ నెలలు గడిచాయి, సంవత్సరాలు దాటిపోయాయి. అయినా సమాచారం అందలేదు. దీంతో బాధితులు సెక్షన్ 19(1) కింద అప్పీల్ కూడా దాఖలు చేశారు. అయితే అప్పిలేట్ అధికారి కార్యాలయం సైతం స్పందించకపోవడం మరింత ఆగ్రహానికి దారితీసింది."ప్రజలకు జవాబుదారీతనం చూపాల్సిన వ్యవస్థ మౌనం పాటిస్తే ప్రజాస్వామ్యం ఎక్కడ?" అని దరఖాస్తుదారులు ఘాటుగా ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కేవలం పరిపాలనా వైఫల్యమా? లేక సమాచారం దాచిపెట్టే ప్రయత్నమా? అనే అనుమానాలు బలపడుతున్నాయి.పంచాయతీరాజ్ శాఖ గ్రామీణాభివృద్ధికి హృదయం లాంటిది. గ్రామాల అభివృద్ధి, నిధుల వినియోగం, పనుల అమలు వంటి కీలక అంశాల్లో పారదర్శకత అత్యవసరం. అలాంటి శాఖలో సమాచారం ఇవ్వడంలో ఇంతటి ఆలస్యం చోటుచేసుకోవడం ప్రజల్లో అనేక సందేహాలకు కారణమవుతోంది. పన్నుల రూపంలో ప్రజలే సమకూర్చిన నిధులతో నడిచే కార్యాలయాలు ప్రజలకే జవాబు చెప్పకపోతే బాధ్యత ఎక్కడ నిలుస్తుంది?దరఖాస్తుదారులు స్పష్టంగా హెచ్చరిస్తున్నారు "ఇప్పటికైనా కమిషనర్ కార్యాలయం స్పందించి పూర్తి సమాచారం అందించాలి. లేనిపక్షంలో రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ను ఆశ్రయించి, చట్టపరమైన పోరాటం ప్రారంభిస్తాం." అవసరమైతే సంబంధిత అధికారులపై జరిమానాలు విధించాలని, క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆర్టీఐ చట్టం అమలులో ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం దెబ్బతింటుంది. చట్టం అమలు చేయాల్సిన వారే దాన్ని లెక్కచేయకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చ తగులుతుందని వారు హెచ్చరిస్తున్నారు.ఇప్పుడిప్పుడే ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతోంది. పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ఈ ఆరోపణలకు సమాధానం ఇస్తుందా? లేక మరింత వివాదాలకు తావిస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రజల హక్కుల విషయంలో రాజీ లేదని స్పష్టం చేసిన ఆర్టీఐ దరఖాస్తుదారులు చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.ప్రజాస్వామ్యంలో సమాచారం హక్కు కేవలం చట్టపరమైన నిబంధన కాదు అది ప్రజల విశ్వాసానికి పునాది. ఆ పునాదిని కదిలించే ప్రయత్నం ఎవరిదైనా సరే, దానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారని సామాజిక వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# రైతులశ్రమను దోషుకుంటున్న హైబ్రిడ్ సీడ్స్ కంపెనీలు ఆర్గనేజర్లు

కరీంనగర్ మార్చి 1ఆర్టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా హైబ్రిడ్ సీడ్స్ కంపనీ మరియు ఆర్గానేజర్ల ఎరలో రైతన్నలు బలిఅయిపోతున్నారు,నారు పోశె సీజన్లో రైతులకు,ఆర్గనేజెర్లు,మాయ మాటలు చెప్పి,కంపెనికి విరుద్దంగా,హామీలు గుప్పిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారు ఎకరాకు 90వేలు పండిన పండకున్న ఇస్తామని గత మూడేళ్లుగా హామీలు ఇస్తున్నారు,సాంకేతిక పరిగ్ఞణంతో తెలివిగారైతులను ఇబ్బందులకి గురి చేస్తున్నారు,ఎకరాకు 30వేలకు పైగా పెట్టుబడి పెట్టిన రైతన్నకు చివరకు కాంపో ఇషన్ 40,నుండి 50వరకే అని అని తెలివిగా ఆర్గనేజర్లు రైతులను నట్టేట ముంచుతున్న సంఘటనలు మానకొండూర్ మండలం లో చోటుచేసుకున్నాయి,పండించ్చిన పంటను జోకి 3నెలలకు పైగా గడుస్తున్న రైతులకు ఇంతవరకు పేమెంట్ రాలేదు అంటే రైతులను ఎంత ఇబ్బంది కీ గురిచేస్తున్నారో,కంపెనీ వారు మాత్రం తెలివి గా 20రోజుల్లోనే డబ్బులు వేషమని చెబుతున్నారు,ఆర్థిక ఇబ్బందులు ఓ వైపు,సీడ్స్ డబ్బులు అందక రైతులు దిక్కు తోచని స్థితిలో కొట్టు మిట్టడుతున్నారు,వెంటనే రైతుల ఒప్పంద మాదిరిగా డబ్బులు చెల్లించి రైతులను ఆడుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తునఉద్యమాలు చేస్తామని రైతుసంగం,వివిధ రాజకీయ పార్టీల నాయకులు హేచ్చరించారు

# పుట్టగొడుగుల్లా తుగ్గలి మండలంలో అక్రమ లేఔట్ లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై జిల్లా అధికారులుచర్యలు తీసుకోవాలి ...



తుగ్గలి మార్చ్ . 01( ఆర్బిఐ ఎక్సెస్ న్యూస్) తుగ్గలి మండలంలో పుట్టగొడుగుల వెలుస్తున్న అక్రమ లేఔట్ లపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని తుగ్గలి మండల పలువురు ప్రజలు అన్నారు. తుగ్గలి మండలంలో అక్రమ లేఅవుట్లు వేసి ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు,తుగ్గలి మండలం తుగ్గలి, గిరిగెట్ల, జొన్నగిరి, చిన్న జొన్నగిరి, పలు పంచాయతీలో బహిరంగంగానే పంచాయతీ అనుమతులు వుడా అనుమతులు లేకుండానే లేఅవుట్లు వేసి ప్రజలను మోసం చేస్తున్నారనని పలువురు విమర్శిస్తున్నారు . రోడ్డు హైవే పక్కన , పల్లెల్లోనూ అనధికార లేఅవుట్లుగా గుర్తించిన పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నించారు. విద్యుత్ శాఖతో పాటు, తాసిల్దార్ కార్యాలయంలోనూ,సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్రమ లేఅవుట్ లో ఉన్న స్థలాలకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని, విద్యుత్ పరఫరా కూడా ఇస్తున్నారని నిబంధనలో పాటించని అక్రమాలు లేఅవుట్లకు ఏ ప్రాతిపదికన వారు ఇవన్నీ చేస్తున్నారు చెప్పాల్సిన అవసరం ఉందని కొందరు ప్రజలు ప్రశ్నించారు. కొన్ని గ్రామ పంచాయతీలలో కూడా అక్రమ లేఅవుట్లు ఉన్నాయని వాటిపై కూడా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే అక్రమ లేఅవుట్లలో కొనుగోలు చేసిన ప్రజలు మోసపోయామని తెలుసుకొని మాకు న్యాయం జరిగేలా చూడాలని వీఆర్ఓల, పంచాయతీ కార్యదర్శిల దృష్టికి తీసుకువచ్చారని అయినా ఫలితం లేదని ప్రజలు వాపోతున్నారు.అక్రమలేఔట్లపై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవటం జరుగుతుందని అప్పటికి చర్యలు తీసుకోకపోతే కార్యాచరణ రూపొందించుకొని పోరాటం చేయడం జరుగుతుందని తుగ్గలి మండల ప్రజలు హెచ్చరించారు.

# ప్రవాస కేరళీయుల భద్రతపై సిఎం విజయన్ ప్రధానికి లేఖ

తిరువనంతపురం : గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేరళ సిఎం పినరయి విజయన్ ప్రధాని మోడీకి లేఖ రాశారు. పరిస్థితి అవసరమైతే లక్షలాది మంది భారతీయుల భద్రత, సంక్షేమంతో పాటు వారి సురక్షిత తరలింపు కోసం చేయాల్సిన ప్రత్యేక కార్యక్రమాల అవసరాన్ని లేఖలో ఉద్ఘాటించారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న వారిలో అగ్రభాగం కేరళా వాసులే ఉన్న సంగతి తెలిసిందే. ఇరాన్పై అమెరికా-ఇజ్రాయిల్ దాడి తర్వాత, గల్ఫ ప్రాంతంలో యుద్ధ నీడలు అలముకుంటున్నాయని, ఈ ప్రాంతంలో పనిచేస్తున్న వారి కుటుంబసభ్యులు, బంధువులు, ఆత్మీయుల భద్రతపై తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. భద్రతా పరిస్థితి మరింత దిగజారితే, యుద్ధ ప్రాంతాల నుండి భారతీయులను తరలించడానికి కార్యాచరణ ప్రణాళిక అవసరమని పునరుద్ఘాటించారు. విదేశాల్లో పనిచేస్తున్న పౌరులు, వారి బంధువుల గురించి సమాచారం కోసం కేరళ ప్రభుత్వం హెల్ప్లైన్లను ప్రారంభించిందని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ) ప్రకారం.. ఉద్రిక్తతలు ప్రారంభమైనప్పటినుండి ప్రవాస కేరళీయుల వ్యవహారాల విభాగం (ఎన్ఒఆర్కెఎ) ఏర్పాటు చేసిన హెల్ప్లైన్లు 381 కాల్స్ను ప్రాసెస్ చేశాయి. ఇప్పటి వరకు, 137మంది ప్రవాసభారతీయులు, గల్ఫ్లో పనిచేస్తున్న 244మంది వ్యక్తులు 24 గంటల ఎన్ఒఆర్కెఎ హెల్ప్డెస్క్ సేవలను వినియోగించుకున్నారు. వీటిలో అత్యధికమైన ఫోన్కాల్స్ విమానాల రద్దు, భద్రతా సూచలనకు సంబంధించినవని సిఎంఒ కార్యాలయం తెలిపింది. భారత ప్రభుత్వం (జిఒఐ) గల్ఫ్ ప్రాంతం నుండి తరలించేందుకు అవసరమైన విమానాలను ఏర్పాటు చేయనుందా అని అడిగినట్లు సిఎంఒ కార్యాలయం తెలిపింది. గల్ఫ్లో పరిస్థితి మరింత దిగజారితే అక్కడి పరిస్థితిపై ప్రవాస కేరళీయులు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఖమేనీ మృతి : ఇరాన్ ధ్రువీకరణ

ఇరాన్ : అమెరికా- ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. ఈ చర్యను ఇరాన్ తీవ్రంగా పరిగణించింది. కచ్చితంగా బదులు తీర్చుకుంటామని హెచ్చరించింది. ఖమేనీ మృతికి సరైన సమాధానం చెప్పకుండా వదిలిపెట్టేది లేదని ఇరాన్ క్యాబినెట్ పేర్కొంది. ఖమేనీ మృతిపై ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ సంతాపం తెలిపింది. తమ సుప్రీం నేతను చంపిన వారికి కఠిన శిక్ష విధిస్తామని, చరిత్రలో ఎన్నడూ చూడని భయంకరమైన దాడులు ఏ క్షణాల్లోనైనా జరగొచ్చని హెచ్చరించింది. ఇజ్రాయెల్, యూఎస్ స్థావరాల లక్ష్యంగా భారీ ఆపరేషన్ చేపట్టేందుకు ఐఆర్జీసీ సిద్ధమైనట్లు అక్కడి మీడియా వెల్లడించింది. ఇక, అమెరికా- ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీ కీలక సలహాదారులు అలీ షంఖానీతో పాటు ఐఆర్జీసీ చీఫ్ మహమ్మద్ పాక్పోర్ ప్రాణాలు కోల్పోయారని తాజాగా ఇరాన్ ధ్రువీకరించింది. ఈ క్రమంలో ఐఆర్జీసీ తన కొత్త కమాండర్-ఇన్-చీఫ్ను నియమించింది. మాజీ రక్షణ మంత్రి అహ్మద్ వాహిదీకి ఆ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మరణించారని ఇరాన్ స్టేట్ టీవీ అధికారికంగా ప్రకటించింది. శనివారం తెల్లవారుజామున అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన వైమానిక దాడుల్లో టెహ్రాన్లోని ఖమేనీ కార్యాలయం ధ్వంసమైంది. ఈ దాడుల్లో ఖమేనీ కుమార్తె, అల్లుడు మరణించినట్లు అధికార మీడియా తెలిపింది. ఖమేనీ కోడళ్ళలో కూడా ఒకరు చనిపోయారని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ అనుబంధంగా ఉండే ఫార్స్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఇరాన్ 40 రోజులపాటు సంతాప దినాలు పాటిస్తుందని ఓ టీవీ ప్రజెంటర్ కన్నీటిపర్యంతమవుతూ చెప్పారు. శనివారం సాయంత్రానికి, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు టెలివిజన్ ప్రసంగంలో సుప్రీం లీడర్ ఇక 'లేరు' అన్నారు -- అయితే ఖమేనీ 'మరణించారు' అని ఆయన నేరుగా చెప్పలేదు.

# నాగ్‌పుర్‌లో భారీ పేలుడు - 15 మంది మృతి

నాగ్పూర్ (మహారాష్ట్ర) : మహారాష్ట్రలోని నాగ్పూర్ జిల్లాలో ఆదివారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. కటోల్ ప్రాంతంలోని ఒక పేలుడు పదార్థాల తయారీ కర్మాగారంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాద సమయంలో విధుల్లో ఉన్న సుమారు 15 మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ భవనం కొంతమేర కుప్పకూలడంతో మరికొందరు శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో కర్మాగారంలో రసాయనాల మిక్సింగ్ ప్రక్రియ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా మంటలు చెలరేగి భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాయపడినవారిని చికిత్స నిమిత్తం నాగ్పూర్లోని స్థానిక ఆసుపత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYA Printed at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA-SAI,ANANTHAUR,ANDHPRADESH- 515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN-THAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016